జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ ఆదివారం 28 జూన్ 2026 సంపుటి : 01 సంచిక :164 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు, సూర్యోదయం : 5:29 సూర్యాస్తమయం : 6:32 చంద్రోదయం: 5:20 , చంద్రాస్తమయం : 4:40 , పంచాంగం : తిథి : శుద్ధ చతుర్దశి రా. 2:16 వరకు, తర్వాత పౌర్ణమి, నక్షత్రం: జ్యేష్ఠ రా. 1:08 వరకు, తర్వాత మూల, యోగం : శుభం మ. 2:18 వరకు, తర్వాత శుక్లం, కరణం : గరజ మ. 1:16 వరకు, తర్వాత వణిజ రా. 2:16 వరకు, తర్వాత భద్ర

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



## రూ.500 ఖర్చు చేసినా సంచి నిండట్లే

- మార్కెట్‌లో ఏది కొందామన్నా పిరమే!
- రాష్ట్రంలో పెరిగిన నిత్యావసరాల ధరలు
- ఆదాయాన్ని మించి పెరుగుతున్న ఖర్చులు
- సామాన్యులపై తీవ్ర ప్రభావం

**హైదరాబాద్/అమరావతి**

ఇటీవల కాలంలో మార్కెట్‌లో ధరలు చూస్తుంటే సామాన్య ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఓ వైపు ఇంధన ధరలు మండుతుండగా, మరోవైపు కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇలా ధరలు పెరగడంతో సామాన్యులపై తీవ్ర ప్రభావం పడుతోంది. సన్నబియ్యం, కోడి గుడ్లు, కూరగాయల ధరలు పెరిగి నెలవారీ ఖర్చులు ఎక్కువయ్యాయని వినియోగదారులు పేర్కొంటున్నారు. ఆదాయం పెరగకున్నా, ఖర్చులు పెరగడంతో ఇంటి బడ్జెట్ పూర్తిగా మారుతోందని వాపోతున్నారు. రాష్ట్రంలో ఎన్నో కుటుంబాలుండగా ఇందులో మెజారిటీ ప్రజలపై ధరల భారం పడుతోంది. రోజువారీ - మిగతా 3లో

## వెలిగొండ ద్వారా ఈ సీజన్‌కే నీళ్లు ఇస్తాం



- దీని ద్వారా 4 జిల్లాల ప్రజలకు మారనున్న తలరాతలు
- నిర్వాసితులకూ న్యాయం చేస్తాం
- 2,351 మంది నిర్వాసితులకు రూ.300 కోట్ల పరిహారం పంపిణీ
- ప్రాజెక్టుపై గత పాలకులది డ్రామా
- మంత్రి నిమ్మలతో కలిసి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన సీఎం చంద్రబాబు

**మార్కాపురం**

వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్--1 ద్వారా ఈ సీజన్ లో నీళ్లను అందిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సీఎం చంద్రబాబు శనివారం మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గంలోని గంటవానిపల్లెలో వెలిగొండ ప్రాజెక్టు పనుల్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఫేజ్--1 కింద 1.19 లక్షల ఎకరాలకు నీళ్లు, 4 లక్షల మందికి తాగునీరు అందిస్తాం. ఫేజ్--2 కింద 3.25 లక్షల - విగతా 3లో



## చిరకాల స్నేహాన్ని మరింత బలోపేతం చేసే చర్చల కోసం ఎదురుచూస్తున్నాను

- సీషెల్స్ పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ
- మూడు రోజుల పాటు ఆ దేశంలో పర్యటించనున్న ప్రధాని
- కీలక అంశాలపై చర్చలు జరిపే అవకాశం
- భద్రత, శ్రేయస్సును పెంపొందించడానికి భారత్, సీషెల్స్ కలిసికట్టుగా కృషి చేస్తాయి



## ఇది యువత భవిష్యత్తును దొంగిలించడమే

- టెట్ పేపర్ లీక్‌పై రాహుల్ గాంధీ ఫైర్
- దేశంలోని విద్యా వ్యవస్థను దోపిడీ వ్యవస్థగా మార్చేశారన్న కాంగ్రెస్ అగ్రనేత
- ప్రశ్నాపత్రాల లీక్ వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందన్న రాహుల్
- టెట్ ప్రశ్నపత్రాల సెట్‌ను రూ.1.5 కోట్లకు ఒప్పందం కుదిరినట్లు గుర్తించిన పోలీసులు

## రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

- గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన కేంద్రమంత్రి
- రాబోయే రెండేళ్లలో దేశంలోని 500కు పైగా నగరాలకు సేవలు విస్తరించనున్నట్లు ప్రకటన
- ఈ జులై 31 లోపు ఏడు ప్రధాన నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభం కానున్నట్లు వెల్లడి
- డ్రైవర్లను భాగస్వాములుగా చేసే సహకార నమూనాతో ఈ ప్లాట్‌ఫామ్ పనిచేస్తుందన్న అమిత్ షా
- 'సహకారం ద్వారానే శ్రేయస్సు' అనే ప్రధాని మంత్రాన్ని సాకారం చేస్తున్నట్లు వ్యాఖ్య




## రీసెర్చ్ పేపర్ల ఉపసంహరణ

- ప్రపంచంలో చైనా తర్వాత భారత్ రెండో స్థానం
- ఉపసంహరణలో గ్లోబల్ టాప్ 10 జాబితాలో ఆరు భారత యూనివర్సిటీలు
- చెన్నై అన్నా యూనివర్సిటీకి తొలి స్థానం, హైదరాబాద్ జేఎన్‌టీయూకు ఐదో ర్యాంక్
- నాణ్యతను పక్కనపెట్టడమే ప్రధాన కారణం



## పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే వారికే పదవులు

- జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ కార్యాచరణ సమావేశంలో పవన్ కల్యాణ్
- అన్ని కులాలను కలుపుకుని వెళ్తేనే మనుగడ సాధించగలమని కార్యకర్తలకు సూచన
- ఏ ఉద్యమమైనా కొత్త తరానికి విస్తరించాలి
- జనసేన పార్టీలో 18 వేలమంది సాధక్‌లు ఉన్నారు
- ఏ ఉద్యమమైనా కొత్త తరానికి విస్తరించాలని, లేకుంటే ఎదుగుదల ఉండదు




**అమరావతి**

పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే వారికి మరిన్ని పదవులు దక్కుతాయని పవన్? స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించి వారి ఎదుగుదలకు సహాయం చేస్తామని జనసేన అధినేత పవన్? కల్యాణ్? అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ కార్యాచరణ సమావేశానికి హాజరైన జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జనసైనికులకు పలు సూచనలు చేశారు. జనసేవ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ సభ్యుల ఎంపిక గురించి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వారి వివరాలు, సమాచారాన్ని ఎప్పటికప్పుడు పారదర్శకంగా సేకరించడమే కమిటీల బాధ్యత - మిగతా 3లో



## నిజమైన శివసైనికులు నాతోనే ఉన్నారు

- రెబల్ ఎంపీలపై ఉద్ధవ్ ఠాక్రే ఫైర్?
- తిరుగుబాటు ఎంపీలపై ఉద్ధవ్ ఠాక్రే ఘాటు వ్యాఖ్యలు
- తిరుగుబాటు ఎంపీల నియోజకవర్గాల్లో పర్యటించనున్నట్లు ప్రకటన
- రూ.50 కోట్లకు ఎంపీ అమ్ముడుపోయారని సంజయ్ దేశ్‌ముఖ్‌పై ఆరోపణలు

## ఫేస్‌బుక్ కామెంట్‌కు కిడ్నాప్, హత్యాయత్నం

- వైసీపీ నేతలపై హోంమంత్రి అనితకు బాధితుడి ఫిర్యాదు
- ఫేస్‌బుక్ కామెంట్‌పై భూమన అనుచరులు కిడ్నాప్ చేశారని బాధితుడి ఆరోపణ
- నాలుక కోసి, నరాలు కట్ చేసి చంపేందుకు యత్నించారని ఫిర్యాదు
- సజ్జల ఫోన్‌తో నిందితులకు స్టేషన్ బెయిల్ ఇచ్చారని ఆవేదన
- టీడీపీ గ్రీవెన్స్‌లో హోంమంత్రి అనితకు బాధితుడు పత్తి మణి అర్జీ
- తనపైనే అక్రమ కేసులు పెట్టి, కుటుంబాన్ని వేధించారని ఆరోపణ



**అమరావతి**

ఫేస్‌బుక్‌లో పెట్టిన ఓ కామెంట్‌కు ప్రతిగా తనను కిడ్నాప్ చేసి, చంపేందుకు ప్రయత్నించారని ఆరోపిస్తూ ఓ బాధితుడు ప్రస్తుత హోంమంత్రి వంగలపూడి అనితకు ఫిర్యాదు చేశారు. వైఎస్ఆర్ కడప జిల్లా రాజంపేట మండలం మన్నూరు గ్రామానికి చెందిన పత్తి మణి, మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో హోంమంత్రితో పాటు టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.డి. నజీర్‌కు తన గోడును విన్నవించారు. బాధితుడు పత్తి మణి తెలిపిన వివరాల ప్రకారం, 2023 జూన్ 9న నాటి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి, - మిగతా 3లో



## కేంద్ర మంత్రికి రూ.99 లక్షల సబ్సిడీ..

- సొంత శాఖ నుంచే లబ్ధిపై వివాదం!
- ఇదో కొత్త తరహా అవినీతి అంటూ విపక్షాల తీవ్ర విమర్శ
- తాను రైతునేనని, 2018లోనే దరఖాస్తు చేసుకున్నానని మంత్రి వివరణ
- కోటి రూపాయలు మంజూరు చేయించుకోవడమేమిటని గెహ్లోట్ విమర్శలు

# చిరకాల స్నేహాన్ని మరింత బలోపేతం చేసే చర్చల కోసం ఎదురుచూస్తున్నాను



ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల పర్యటన (జూన్ 27-29) నిమిత్తం శనివారం సీషెల్స్‌కు బయలుదేరారు. ఈ పర్యటనలో ఆయన సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకలకు హాజరుకానున్నారు. అలాగే సీషెల్స్‌తో భారత్ స్నేహాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఆ దేశ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినితో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఈ నేపథ్యంలో సీషెల్స్ బయలుదేరే ముందు మోదీ ప్రకటన విడుదల చేశారు. భారత్‌కు సీషెల్స్ ఒక విలువైన సముద్ర పొరుగు దేశమని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. 'విజన్ మహాసాగర్', గ్లోబల్ సౌత్ పట్ల భారత్‌కు ఉన్న ఉమ్మడి నిబద్ధతలో సీషెల్స్ ఒక కీలక భాగస్వామి అని తెలిపారు. సీషెల్స్‌తో చిరకాల స్నేహాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో జరగనున్న ద్వైపాక్షిక చర్చల కోసం తాను ఎదురుచూస్తున్నానని వెల్లడించారు. పరస్పర విశ్వాసం, గౌరవం, ఉమ్మడి ప్రజాస్వామ్య విలువలతో పాతుకుపోయిన భారత్-సీషెల్స్ దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదికి 50 ఏళ్లు పూర్తవుతున్నాయని అన్నారు. "హిందూ మహాసముద్ర ప్రాంతంలో భద్రత, శ్రేయస్సును పెంపొందించడానికి భారత్, సీషెల్స్ కలిసికట్టుగా కృషి చేస్తాయి. సీషెల్స్ అధ్యక్షుడు హెర్మిని ఆహ్వానం మేరకు జూన్ 27-29 తేదీల మధ్య ఆ దేశంలో పర్యటిస్తున్నాను. ఈ సందర్భంగా సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకల్లో గౌరవ అతిథిగా పాల్గొంటాను. ఈ చారిత్రక అవకాశం రెండు దేశాలను కలిపి ఉంచే బలమైన ప్రజాస్వామ్య విలువలను, పార్లమెంటరీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో సీషెల్స్ అధ్యక్షుడు హెర్మిని భారత్ పర్యటన స్ఫూర్తితో ఇరు దేశాల చిరకాల స్నేహాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో జరగబోయే చర్చల కోసం ఎదురుచూస్తున్నాను."

**ప్రవాస భారతీయులను కలవడం కోసం ఎదురుచూస్తున్నాను : మోదీ**

రెండు దేశాల మధ్య సజీవ వారధిగా నిలుస్తున్న సీషెల్స్‌లోని చైతన్యవంతమైన ప్రవాస భారతీయులతో మమేకమవ్వడానికి తాను ఎదురుచూస్తున్నానని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. "నా పర్యటన ఇరు దేశాల మధ్య ఉన్న చిరకాల బంధాలను మరింత బలోపేతం చేస్తుంది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో సముద్ర సహకారాన్ని పెంపొందిస్తుంది. సురక్షితమైన, శాంతియుతమైన, సుసంపన్నమైన హిందూ మహాసముద్ర ప్రాంతం అనే మన ఉమ్మడి ఆశయాన్ని ముందుకు తీసుకెళ్తుంది. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినితో చర్చలు జరపడానికి ఎదురుచూస్తున్నాను. రెండు దేశాలు దౌత్య సంబంధాలు 50వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో నేను సీషెల్స్‌లో పర్యటిస్తున్నాను. ఈ పర్యటన సందర్భంగా సీషెల్స్ జాతీయ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగించే తొలి భారత ప్రధానిగా నిలిచే గౌరవం నాకు దక్కనుంది. " అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**మోదీకి స్వాగతం పలుకుతూ పోస్టర్లు**

మరోవైపు తమ దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించనున్న నేపథ్యంలో విక్టోరియా-మహే ప్రాంతంలో సందడి నెలకొంది. అక్కడ ప్రవాస భారతీయులు నరేంద్ర మోదీకి స్వాగతం పలుకుతూ పోస్టర్లను ఏర్పాటు చేశారు. దీంతో సీషెల్స్ రాజధాని నగరం విక్టోరియాలో పండుగ వాతావరణం ఏర్పడింది. కాగా, 2015లో ప్రధాని మోదీ చివరిసారిగా సీషెల్స్‌లో పర్యటించారు. మళ్లీ 11 ఏళ్ల తర్వాత ఆ దేశ పర్యటనకు వెళ్లారు.

**విదేశాంగ శాఖ కీలక ప్రకటన**

సీషెల్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల పర్యటన నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. ఇరు దేశాధినేతలు రక్షణ, సముద్ర భాగస్వామ్యంపై చర్చలు జరపనున్నట్లు తెలిపింది. ఈ పర్యటన సందర్భంగా భారత్-సీషెల్స్ పరస్పర సహకారాన్ని పూర్తి స్థాయిలో సమీక్షించడానికి, పరస్పరం ఆసక్తి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి హెర్మినితో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని వెల్లడించింది. అలాగే ప్రధాని మోదీ సీషెల్స్ జాతీయ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగిస్తారని పేర్కొంది. ప్రవాస భారతీయులతో కూడా మాట్లాడుతారని స్పష్టం చేసింది.

# నిజమైన శివసైనికులు నాతోనే ఉన్నారు



శివసేన (యూబీటీ)కి చెందిన ఆరుగురు లోక్‌సభ సభ్యులు ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేనలో చేరిన నేపథ్యంలో పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే స్పందించారు. కొందరు ఎంపీలు పార్టీని వీడినంత మాత్రాన శివసేన బలహీనపడదని, "నిజమైన శివసైనికులు నాతోనే ఉన్నారు" అని స్పష్టం చేశారు. పదవుల కోసం కొందరు పార్టీ మారినా, క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, ప్రజల మద్దతు తమకే ఉందని అన్నారు. తిరుగుబాటు చేసిన ఎంపీల నియోజకవర్గాల్లో పర్యటించి పార్టీని మరింత బలోపేతం చేస్తానని ఉద్ధవ్ ఠాక్రే ప్రకటించారు. యవత్‌మాల్ పర్యటన సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన ఉద్ధవ్ ఠాక్రే, తిరుగుబాటు చేసిన ఎంపీలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "నిజమైన శివసైనికులు నాతోనే ఉన్నారు. మిగిలిన వారి ప్రవర్తనను ప్రజలంతా చూస్తున్నారు. అలాంటి వ్యక్తులు ఇంతకాలం మనతో కలిసి ఉండటం సిగ్గుగా అనిపిస్తోంది" అని వ్యాఖ్యానించారు. పదవులు, రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు పార్టీ మారినా, క్షేత్రస్థాయిలో కార్యకర్తలు మాత్రం తమ వెంటే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల విశ్వాసమే తమకు అతిపెద్ద బలమని ఉద్ధవ్ పేర్కొన్నారు. తిరుగుబాటు చేసిన ఎంపీల నియోజకవర్గాల్లో తాను స్వయంగా పర్యటించి పార్టీ కార్యకర్తలను కలుస్తానని వెల్లడించారు. అక్కడ పార్టీని మరింత బలోపేతం చేసే కార్యాచరణ చేపడతామని చెప్పారు. త్వరలో నాగ్‌పూర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించి పార్టీ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని నింపనున్నట్లు వెల్లడించారు.

**శివసేన ఎప్పుడూ అంతమవ్వదు**

ఇదిలా ఉండగా శివసేన (యూబీటీ) రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ కూడా తిరుగుబాటు ఎంపీలపై తీవ్ర విమర్శలు చేశారు. "శివసేన అంతమైపోదు. ఠాక్రేలు ఎప్పుడూ ముగిసిపోరు. బూడిదలో నుంచి మళ్లీ లేచి నిలబడతారు" అంటూ వ్యాఖ్యానించారు. పార్టీని వీడిన వారు శివసేనను బలహీనపరచలేరని, నిజమైన శివసైనికులు ఇప్పటికీ ఉద్ధవ్ ఠాక్రే వెంటే ఉన్నారని స్పష్టం చేశారు. అంతే కాకుండా తిరుగుబాటు ఎంపీ సంజయ్ దేశ్‌ముఖ్‌ను లక్ష్యంగా చేసుకుని రౌత్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన రూ.50 కోట్లకు అమ్ముడుపోయారని ఆరోపించారు. "వ్యవసాయ మార్కెట్‌లో సరుకులకు విలువ లేదు. కానీ 15 రోజుల క్రితం ఇక్కడ రూ.50 కోట్లకు ఒక 'సరుకు' అమ్ముడుపోయింది. ఆయనే మీ ఎంపీ. ఆయన రాజకీయంగా ముగిసిపోయారు. ఇప్పుడు ఆయనకు తుది సంస్కారాలు చేసి ముందుకు సాగండి."

**ప్రజలే తగిన సమాధానం చెబుతారు**

శివసేన (యూబీటీ)తో తాము కొనసాగడం ఎవరికీ చేసిన ఉపకారం కాదని రౌత్ అన్నారు. పార్టీ సిద్ధాంతాలు, బాలాసాహెబ్ ఠాక్రే ఆశయాలపై విశ్వాసంతోనే తాము విధేయంగా ఉన్నామని చెప్పారు. ఉద్ధవ్ ఠాక్రే నాయకత్వం వల్లే కొందరు నేతలకు రాజకీయ విలువ వచ్చిందని, రానున్న ఎన్నికల్లో ప్రజలే వారికి తగిన సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. భారతీయ జనతా పార్టీపై కూడా రౌత్ విమర్శలు గుప్పించారు. అభివృద్ధి కోసమే పార్టీ మారామని తిరుగుబాటు నేతలు చెబుతున్నారని, అయితే 12 ఏళ్ల పాలనలో దేశంలో ఎంత అభివృద్ధి జరిగిందో ప్రధాని నరేంద్ర మోదీ సొంత నియోజకవర్గమైన వారణాసిని చూస్తే అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. అక్కడ ఇప్పటికీ రహదారులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల సమస్యలు ఉన్నాయని విమర్శించారు. ఇటీవల శివసేన (యూబీటీ)కి చెందిన పలువురు లోక్‌సభ సభ్యులు ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేనలో చేరడంతో మహారాష్ట్ర రాజకీయాల్లో కొత్త పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ ఠాక్రే, సంజయ్ రౌత్ వరుసగా స్పందిస్తూ పార్టీ కార్యకర్తల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేస్తున్నారు. తిరుగుబాట్లు వచ్చినా శివసేన (యూబీటీ) మరింత బలోపేతమవుతుందని, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతామని పార్టీ నాయకత్వం స్పష్టం చేస్తోంది.

# రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు



రవాణా రంగంలో సహకార స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో 'భారత్ ట్యాక్సీ' దేశవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరించబోతోందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. రాబోయే రెండు సంవత్సరాల్లో దేశంలోని 500కు పైగా నగరాలు, పట్టణాల్లో ఈ సహకార మొబిలిటీ ప్లాట్‌ఫామ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నేడు గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన సందర్భంగా అమిత్ షా ఈ కీలక ప్రకటన చేశారు. గుజరాత్‌లోని అన్ని ప్రధాన నగరాల్లో టూ-వీలర్లు, ఆటో-రిక్షాలు, ఫోర్-వీలర్లు అనే మూడు విభాగాల్లోనూ భారత్ ట్యాక్సీ సేవలు అధికారికంగా ప్రారంభమయ్యాయని అమిత్ షా తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా సేవలు అందిస్తున్న ఈ ప్లాట్‌ఫామ్, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయి కార్యకలాపాలు మొదలుపెట్టిందని వివరించారు. ఈ సంస్థ జాతీయ విస్తరణలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు. విస్తరణ ప్రణాళికల గురించి వివరిస్తూ.. రాబోయే నెలల్లో దేశవ్యాప్తంగా భారత్ ట్యాక్సీ వేగంగా కార్యకలాపాలు ప్రారంభిస్తుందని ఆయన అన్నారు. "ఈ వేదిక నుంచి నేను స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. రాబోయే ఏడాదిన్నర నుంచి రెండేళ్లలోపు, మేము 500కు పైగా నగరాలకు చేరుకుంటాం. దేశంలో సేవలు అందని ప్రదేశమంటూ ఉండదు" అని అమిత్ షా నొక్కి చెప్పారు. జులై 31వ తేదీలోగా నాగ్‌పూర్, పుణే, ముంబై, లక్నో, చండీగఢ్, జైపూర్, కోల్‌కతా వంటి ఏడు కీలక నగరాల్లో సేవలు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. భారత్ ట్యాక్సీ ప్రత్యేకత సహకార నమూనా అని అమిత్ షా తెలిపారు. ఇందులో డ్రైవర్లు కేవలం కాంట్రాక్టర్లుగా కాకుండా సంస్థలో వాటాదారులుగా, సభ్యులుగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు. "ఇప్పటికే సుమారు ఏడు లక్షల మంది 'సారథులు' (డ్రైవర్-సభ్యులు) భారత్ ట్యాక్సీ కుటుంబంలో భాగమయ్యారు. ఈ రోజు మీరు కూడా ఈ కుటుంబంలో చేరడం చాలా సంతోషంగా ఉంది" అని గుజరాత్‌లో కొత్తగా చేరిన సభ్యులను ఉద్దేశించి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'సహకారం ద్వారానే శ్రేయస్సు' అనే మంత్రాన్ని సాకారం చేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని అమిత్ షా పేర్కొన్నారు. మొబిలిటీ, రవాణా రంగాల్లో సహకార ఉద్యమాన్ని విస్తరించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. భారత్ ట్యాక్సీలో చేరడం ద్వారా డ్రైవర్లు తమ శ్రేయస్సు, గౌరవం, భద్రతకు మార్గం సుగమం చేసుకున్నారని ఆయన అన్నారు. భవిష్యత్తులో భారత రవాణా రంగంలో భారత్ ట్యాక్సీ ఒక ప్రధాన సహకార సంస్థగా ఎదుగుతుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## 'ఇది యువత భవిష్యత్తును దొంగిలించడమే'



మహారాష్ట్ర టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ప్రశ్నాపత్రం లీక్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలోని విద్యా వ్యవస్థను దోపిడీ వ్యవస్థగా మార్చేశారని ఆరోపించారు. ప్రశ్నాపత్రాల లీక్ వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. "మరోసారి ప్రశ్నపత్రం లీక్. మరో పరీక్ష రద్దు. ఈసారి, మహారాష్ట్ర [illegible]జు పరీక్ష. దేశంలోని విద్యా పరీక్షల వ్యవస్థ ఒక దోపిడీ వ్యవస్థగా మారిపోయింది. దీనివల్ల దేశంలోని యువత అంతా అభద్రతాభావంలో పడిపోయారు. ఇది కేవలం ప్రశ్నపత్రం లీక్ మాత్రమే కాదు, ఇది యువత భవిష్యత్తును దొంగిలించడమే."

ఇదిలా ఉండగా, థానే జిల్లాలోని భివాండీ పట్టణంలో టెట్ పేపర్ లీక్ జరిగినట్లు పోలీసులకు సమాచారం అందింది. టెట్ అసలు ప్రశ్నపత్రంలోని ప్రశ్నలను పోలి ఉన్న కొన్ని పత్రాలు కొందరి వద్ద ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆదివారం జరగాల్సిన [illegible]జు-2026 పరీక్షను వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి భివాండీ పోలీసులు ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. అయితే, దిల్లీ నుంచి భివాండికి తీసుకువచ్చిన [illegible]జు ప్రశ్నపత్రాల సెట్‌ను రూ.1.5 కోట్ల భారీ మొత్తానికి విక్రయించేందుకు ఒప్పందం జరిగినట్లు పోలీసులు గుర్తించారు.


మరోవైపు, టెట్‌ను పూర్తి పారదర్శకతతో పరీక్షను నిర్వహించడానికి కట్టుబడి ఉన్నామని మహారాష్ట్ర స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎగ్జామినేషన్ (ఎంఎస్?సీఈ) ఒక ప్రకటనలో పేర్కొంది.

## కేంద్ర మంత్రికి రూ.99 లక్షల సబ్సిడీ



కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి వివాదంలో చిక్కుకున్నారు. తన సొంత మంత్రిత్వ శాఖ పరిధిలోని పథకం ద్వారా ఆయన ఏకంగా రూ.99.03 లక్షల సబ్సిడీని పొందడం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. దీనిని కొత్త తరహా అవినీతిగా అభివర్ణిస్తూ విపక్షాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. రాజస్థాన్‌లోని పర్బత్‌సర్ తహసీల్ పీహ్ గ్రామంలో గల చౌదరి కుటుంబ వ్యవసాయ క్షేత్రంలో వాణిజ్యపరంగా దోసకాయల సాగు నిమిత్తం ఈ సబ్సిడీ మంజూరైంది. జాతీయ ఉద్యానవన బోర్డు ఈ ప్రాజెక్టుకు 2026 మార్చి 11న తుది ఆమోదం తెలిపింది. మార్చి 30న సబ్సిడీ మొత్తం ఆయన బ్యాంక్ ఖాతాలో జమ అయింది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేసే ఈ జాతీయ ఉద్యానవన బోర్డుకు భగీరథ్ చౌదరి ఎక్స్-అఫీషియో వైస్-ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తుండటమే ఈ వివాదానికి ప్రధాన కారణమైంది. ఈ ఆరోపణలను మంత్రి భగీరథ్ చౌదరి తీవ్రంగా ఖండించారు. "నేను ఒక రైతును, చిన్నతనం నుంచే వ్యవసాయం చేస్తున్నాను. ఇందులో దాచాల్సింది ఏమీ లేదు. వేలాది మంది రైతులు పాలీహౌస్‌లు ఏర్పాటు చేసుకుని సబ్సిడీలు పొందుతున్నారు, నేను కూడా అదే నిబంధనల ప్రకారం పొందాను. దీనికోసం 2018లోనే దరఖాస్తు చేసుకున్నాను" అని ఆయన స్పష్టం చేశారు. తన ఫామ్‌లో తీసుకున్న రుణాలు, సబ్సిడీల వివరాలతో కూడిన బోర్డును అక్కడ ప్రదర్శిస్తున్నామని, ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు శిక్షణ కూడా ఇస్తున్నామని ఆయన వివరించారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు దాడిని ఉద్ధృతం చేసింది. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ స్పందిస్తూ, "కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రిగా ఉండి, తన సొంత మంత్రిత్వ శాఖలోని పథకం కింద తన క్షేత్రానికే కోటి రూపాయల సబ్సిడీ మంజూరు చేయించుకోవడాన్ని ఏమనాలి?" అని ప్రశ్నించారు. ఇది మోదీ ప్రభుత్వంలో అవినీతికి నిదర్శనమని ఆయన విమర్శించారు. 'మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్' కింద వాణిజ్య ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ సబ్సిడీలు అందిస్తోంది. అయితే, మంత్రి నేరుగా పర్యవేక్షించే కమిటీ కాకుండా, మరో ప్రాజెక్ట్ ఆమోద కమిటీ ఈ సబ్సిడీకి అనుమతి ఇచ్చిందని రికార్డులు వెల్లడిస్తున్నాయి.

## రీసెర్చ్ పేపర్ల ఉపసంహరణ



అంతర్జాతీయ పరిశోధన రంగంలో అగ్రగామిగా ఎదగాలని ఆకాంక్షిస్తున్న భారత్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. పరిశోధన పత్రాల ఉపసంహరణ (రిట్రాక్షన్)లో అంతర్జాతీయ స్థాయిలో మన దేశం రెండో స్థానంలో నిలవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. 2025 సంవత్సరానికి సంబంధించి ప్రపంచవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో పరిశోధన పత్రాలను వెనక్కి తీసుకున్న తొలి పది విశ్వవిద్యాలయాల జాబితాలో ఏకంగా ఆరు భారతీయ వర్సిటీలు ఉండటం గమనార్హం. ఈ వివరాలను 'రిట్రాక్షన్ వాచ్' డేటాబేస్ వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం, 2025లో చైనా 1,701 పరిశోధన పత్రాల ఉపసంహరణతో ప్రథమ స్థానంలో ఉండగా, భారత్ 887 రిట్రాక్షన్లతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనల్లో మన దేశం వాటా కేవలం 5 శాతమే అయినప్పటికీ, ఉపసంహరణల్లో మాత్రం 21 శాతం వాటాను కలిగి ఉండటం పరిశోధనల నాణ్యతా ప్రమాణాలపై పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ జాబితాలో చెన్నైలోని అన్నా యూనివర్సిటీ 161 రిట్రాక్షన్లతో అంతర్జాతీయంగా మొదటి స్థానంలో నిలిచింది. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం టెక్నికల్ యూనివర్సిటీ (160), సవీత ఇన్‌స్టిట్యూట్ (159) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ 104 రిట్రాక్షన్లతో ఐదో స్థానంలో నిలవగా, లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ 98 ఉపసంహరణలతో ఆరో స్థానంలో నిలిచింది. నాణ్యత ప్రమాణాలను విస్మరించి పరిశోధన పత్రాలను ప్రచురించడమే ఈ దుస్థితికి ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. పరిశోధనలో లోపాలు, అవాస్తవిక ఫలితాలు, కృత్రిమ మేధ (ఏఐ) వాడకం వంటి కారణాల వల్ల పలు జర్నల్లు ఈ పత్రాలను తిరస్కరించాయి. ఈ పరిణామాలను తీవ్రంగా పరిగణించిన కేంద్ర ప్రభుత్వం, 2025 నుంచి నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)లో రిట్రాక్షన్లకు పెనాల్టీలు విధించడం వంటి కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది.

# రూ.500 ఖర్చు చేసినా సంచి నిండట్లే

-మొదటిపేజీ తరువాయి

కూలీలు, ఆటో డ్రైవర్లు, చిన్న ఉద్యోగులు, పింఛన్‌పై ఆధార పడేవారు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**సన్నబియ్యం షాక్**

గత నెలలో 26 కిలోల సన్నబియ్యం సంచి రూ.1,400 వరకు ఉండగా, ప్రస్తుతం రూ.1600 నుంచి రూ.1700ల వరకు చేరింది. ఒక్కో కుటుంబానికి నెలకు రూ.200 నుంచి రూ.250 వరకు అదనపు భారం పడుతోంది. గడిచిన 20 రోజుల్లోనే 15 నుంచి 20 శాతం వరకు ధరలు పెరిగినట్లు వ్యాపారులు తెలిపారు. అలాగే రాష్ట్రాల్లో ఇతర ఉత్పత్తి తగ్గడం తో పాటు తెలంగాణలో సన్నాలకు బోనస్ ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేయడంతో మార్కెట్లోకి వచ్చే ధాన్యం తగ్గిపోయింది. పలు జిల్లాలో ఎక్కువగా వినియోగించే జైశ్రీరాం, ఆర్‌ఎన్ఆర్, హెచ్ఎంటీ, బీపీటీ రకాల ధరలు పెరిగాయి.

**ఇతర రాష్ట్రాల నుంచి విక్రయాలు**

మార్కెట్లో ఉల్లి ధర ఘాటెక్కి కిలో రూ.40కి చేరింది. రూ.30 వరకు కిలో ఉన్న టమాట పది రోజుల క్రితం రూ.60 వరకు చేరి ఇప్పుడు రూ.40కు చేరింది. పచ్చి మిర్చి, పప్పులు, వంటనూనె ఇలా వంటింటి ధరలు ప్రతి ఇంటింటా సెగలు పుట్టిస్తున్నాయి. వర్షాలు సకాలంలో కురవకపోవడం, రవాణా ఖర్చుల భారం, రైతులు కూరగాయల సాగు తగ్గించడం మూలంగా ఉమ్మడి కరీంనగర్? జిల్లాలో కూరగాయల ధరలు పెరుగుదలకు కారణమవుతున్నాయి. టమాట ఏపీ నుంచి, ఉల్లి మహారాష్ట్ర నుంచి, కీరదోస, క్యారెట్? బెంగళూరు, పచ్చిమిర్చి అనంతపురం, ఆలుగడ్డ హైదరాబాద్? నుంచి వస్తున్నాయి. వంటిమామిడి మార్కెట్ నుంచి కూడా పలు కూరగాయలను హోల్?సేల్?గా తెచ్చి విక్రయిస్తున్నారు.

**కొండెక్కిన కోడిగుడ్డు**

కోడిగుడ్ల ధర పెరుగుతుండటంతో సామాన్య, మధ్య తరగతి



కుటుంబాలపై అదనపు భారం పడుతోంది. అయితే ఇటీవల ఆరోగ్యంపై శ్రద్ధ పెరగడం కారణంగా పోషకాహారం కోసం గుడ్ల వినియోగం విపరీతంగా పెరిగింది. గతంలో రూ.5 నుంచి రూ.6 వరకు ఉన్న గుడ్డు ధర ప్రస్తుతం రూ.7 నుంచి రూ.8 వరకు పెరగడం వల్ల ఇది కాస్త నెలవారీ ఖర్చులపై ప్రభావం చూపుతోంది. మరోవైపు కోళ్లదాణా ధరలు పెరగడం వల్ల ఉత్పత్తి ఖర్చు పెరగడం మూలంగానే గుడ్ల ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు.

**మరింత పెరిగే అవకాశం**

ఇవి తెలంగాణ రాష్ట్రం నుంచి పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, అస్సాం రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. ఏప్రిల్‌లో యుద్ధం కారణంగా గుడ్ల ధరలు పడిపోయాయి. ఒక గుడ్డు ఉత్పత్తి కావాలంటే రైతుకు కనీసం సరాసరి రూ.5.50 ఖర్చు వస్తుంది. ఏప్రిల్?లో రైతులు రూ.3.50కే విక్రయించారు. మే నెలలో రూ.5.60కు, జూన్? 18 నుంచి రూ.6.35కు విక్రయిస్తున్నారు. ఇది మార్కెట్‌లోకి వచ్చేసరికి గుడ్డపై రూపాయి నుంచి రూ.1.20కు పెరుగుతుంది. అయితే రానున్న రోజుల్లో ధర మరింత పెరిగే అవకాశం ఉందని కోళ్ల రైతులు చెబుతున్నారు.

# 5న భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభం

**విజయనగరం :** ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, నవ్యాంధ్రప్రదేశ్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. జూలై 5న భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని అత్యంత వైభవంగా ప్రారంభించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుని, రికార్డు సమయంలో పనులను పూర్తి చేయించారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి తుది అధికారిక షెడ్యూల్ ఆమోదం కోసం రాష్ట్ర అధికార యంత్రాంగం ప్రస్తుతం వేచి చూస్తోంది. ప్రస్తుతం విశాఖపట్నంలో ఉన్న విమానాశ్రయం ఐఎన్ఎస్ డేగా నేవీ రక్షణ పరిధిలో ఉండటం వల్ల అంతర్జాతీయ సర్వీసులకు, రాత్రి వేళల్లో విమానాల రాకపోకలకు అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా జీఎమ్ఆర్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించారు. అత్యాధునిక రన్‌వే, అంతర్జాతీయ కార్గో టెర్మినల్, ఏకకాలంలో పదుల సంఖ్యలో విమానాలు పార్క్ చేసే ఏప్రాన్ సౌకర్యాలతో ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ రూపుదిద్దుకుంది. ఇది అందుబాటులోకి వస్తే ప్రపంచ దేశాల నుండి నేరుగా విశాఖకు విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయిభోగాపురం విమానాశ్రయం కేవలం ప్రయాణికుల రాకపోకలకే పరిమితం కాకుండా, ఉత్తరాంధ్ర ఆర్థిక వృద్ధికి ఒక ప్రధాన చోదక శక్తిగా మారబోతోంది. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఉన్న ఫార్మా హబ్‌లు, ఐటీ కారిడార్లు, అక్వా రంగానికి ఈ అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ కార్గో సేవలు విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నాయి. ఇక్కడి ఉత్పత్తులను నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు వీలవుతుంది. దీనివల్ల వందలాది గ్లోబల్ కంపెనీలు ఉత్తరాంధ్ర వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని, తద్వారా వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆర్థిక విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్ వరకు ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు వీలుగా



ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన సిక్స్ లేన్ బీచ్ కారిడార్ రోడ్డు పనులను కూడా వేగవంతం చేసింది. ఈ కనెక్టివిటీ వల్ల భోగాపురం పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి రెక్కలు వచ్చాయి. అలాగే రుషికొండ, భీమిలి, తొట్లకొండ తీరప్రాంతాలు గ్లోబల్ టూరిజం స్పాట్స్‌గా మారబోతున్నాయి. అంతర్జాతీయ పర్యాటకులు నేరుగా ఇక్కడికి చేరుకునే వీలుండటంతో హోటల్, హాస్పిటాలిటీ రంగాలు ఊపందుకోనున్నాయి.గతంలోనే ఈ ప్రాజెక్టుకు బీజం వేసిన చంద్రబాబు నాయుడు, మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భోగాపురం పనులపై ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించారు. నిధుల కొరత లేకుండా చూస్తూ, నిర్మాణ సంస్థ జీఎమ్ఆర్‌పై ఒత్తిడి తెచ్చి పనులను పరుగులు పెట్టించారు. పౌర విమానయాన శాఖ నుంచి అవసరమైన అన్ని రకాల అనుమతులు, ట్రయల్ రన్స్‌ను ఇప్పటికే విజయవంతంగా పూర్తి చేశారు. జూలై 5న ఈ మెగా ప్రాజెక్ట్‌ను ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభించి, తమ ప్రభుత్వ డెవలప్‌మెంట్ విజన్‌ను దేశవ్యాప్తంగా చాటాలని కూటమి భావిస్తోంది. ఎయిర్‌పోర్ట్ రన్‌వే, టెర్మినల్ బిల్డింగ్, ఏటీసీ టవర్ పనులు వంద శాతం పూర్తవడంతో పీఎమ్ఓ నుంచి క్లియరెన్స్ రాగానే అధికారికంగా ప్రారంభోత్సవ తేదీని ప్రకటించనున్నారు. ప్రధాని మోదీ పర్యటన ఖరారైతే.. అదే రోజు ఉత్తరాంధ్రలో మరికొన్ని కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ సిద్ధం చేస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం అనేది నవ్యాంధ్రప్రదేశ్ జెట్ స్పీడ్‌తో అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ఒక మైలురాయి కాబోతోందనడంలో ఎలాంటి సందేహం లేదని సామాన్య ప్రజల భావన.

# జూలై మూడు నుంచి అక్షర గోవిందం

**తిరుమల :** చిన్నారుల తల్లిదండ్రులకు తిరుమల తిరుపతి దేవస్థానం మంచి అవకాశం కల్పిస్తోంది. శ్రీవారి సన్నిధిలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన నిర్వహించుకునే సదుపాయం కల్పిస్తోంది. అక్షర గోవిందం పేరుతో జూలై మూడో తేదీ నుంచి ఈ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు టీటీడీ తెలిపింది. ఆసక్తి గల తల్లిదండ్రులు వకుళామాత ఆలయానికి గంట ముందుగా చేరుకుని నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. కార్యక్రమంలో భాగంగా టీటీడీ ఉచితంగా కిట్లు కూడా అందించనుంది.తిరుమల తిరుపతి దేవస్థానం మరో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. జూలై మూడో తేదీ నుంచి అక్షర గోవిందం కార్యక్రమం ప్రారంభించనుంది. చిన్నారులలో సనాతన ధర్మంపై ఆసక్తి పెంచటం, వారి విద్యాభ్యాసం శుభప్రదంగా సాగాలనే ఉద్దేశంతో అక్షర గోవిందం, అన్న ప్రాశన కార్యక్రమాలను జూలై మూడో తేదీ నుంచి టీటీడీ ప్రారంభించనుంది. తిరుపతిలోని వకుళామాత ఆలయంలో అక్షర గోవిందం , అన్నప్రాశన కార్యక్రమాలు ప్రారంభ కానున్నాయి. జూలై మూడో తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి 12 గంటల 30 నిమిషాల వరకూ వకుళామాత ఆలయంలో సంప్రదాయబద్ధంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం జరుగుతుంది. అక్షరాభ్యాసం పూర్తి అయిన తర్వాత ఆశీర్వచనం, ప్రసాదం, ప్రత్యేకంగా రూపొందించిన అక్షర గోవిందం కిట్ టీటీడీ అందిస్తుంది.అక్షర గోవిందం కార్యక్రమంలో పాల్గొనేందుకు మూడు నుంచి ఐదేళ్లలోపు వయసు ఉన్న చిన్నారులు అర్హులు.



ఇక అక్షరాభ్యాసం పూర్తయిన తర్వాత అందించే అక్షర గోవిందం కిట్‌లో టీటీడీ వివిధ వస్తువులను చేర్చింది. రాతపలక, బలపంతో పాటుగా శ్రీవారి అక్షింతలు, కంకణం, పసుపు, కుంకుమ, వకుళామాత, వేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవారు సరస్వతీ దేవి చిత్రపటాలు ఉంటాయి. అలాగే గోవిందనామాలు, శ్రీవారి సుప్రభాతం, పెద్దబాలశిక్ష వంటివి ఉచితంగా అందిస్తారు. అక్షరాభ్యాసంతో పాటుగా వకుళామాత ఆలయంలో వేదమంత్రోచ్చారణల మధ్య చిన్నారులకు అన్నప్రాశన కూడా నిర్వహిస్తారు. మరోవైపు అక్షర గోవిందం కార్యక్రమంలో పాల్గొనేందుకు ముందస్తు అనుమతి తప్పనిసరి. ఈ కార్యక్రమంలో పాల్గొనే ఆసక్తి ఉన్నవారు గంట ముందుగానే వకుళామాత ఆలయానికి చేరుకుని ఆలయ ప్రాంగణంలో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని టీటీడీ తెలిపింది. అలాగే జూలై నాలుగో తేదీ నుంచి మంగళవారం మినహా మిగతా వారం రోజులూ వకుళామాత ఆలయంలో శుభ ముహూర్తంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు.రోజుకు 50 మంది చిన్నారులకు... బ్యాచ్‌కు 25 మంది చొప్పున రెండు బ్యాచులలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. అలాగే అక్షర గోవిందం కార్యక్రమానికి హాజరయ్యే చిన్నారులు తల్లిదండ్రులు సంప్రదాయ వస్త్రధారణలో హాజరుకావాల్సి ఉంటుందని టీటీడీ తెలిపింది

## వెలిగొండ ద్వారా ఈ సీజన్‌కే నీళ్లు ఇస్తాం

-మొదటిపేజీ తరువాయి

ఎకరాలకు సాగునీరు, 11.25 లక్షల మందికి తాగునీరు అందుతుంది. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని.. అలాగే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని.. ఇందుకు తనది గ్యారెంటీ అంటూ ముఖ్యమంత్రి ప్రకటించారు. వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి 2,351 మంది నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిమిత్తం రూ.300 కోట్ల విలువైన చెక్కును ముఖ్యమంత్రి అందించారు. ప్రాజెక్టు పరిధిలోని రైతులు, నిర్వాసితులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. వెలిగొండ ప్రాజెక్టు చరిత్ర... మార్కాపురం జిల్లా అభివద్ధి ప్రణాళికలను వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రాజెక్టుకు భూములివ్వడం అంటే త్యాగం చేసినట్టే. పూర్వీకుల నుంచి వచ్చిన భూములను ప్రాజెక్టు కోసం వదులుకున్నారు. వెలిగొండ ప్రాజెక్టు నాలుగు జిల్లాల తలరాతను మారుస్తుంది. ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్ సమస్యలు ఉన్నాయి.. దీంతో ఇక్కడి స్థానికులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. మార్కాపురం ప్రాంతం అంటే కరవు ప్రాంతమని పేరు... ఈ ప్రాంతానికి కృష్ణా నీళ్లు వస్తాయని ఎవ్వరూ అనుకోలేదు. మార్కాపురం ప్రాంతానికి కష్ణా నీళ్లిచ్చేందుకు ఎన్టీఆర్ 1985లోనే ఆలోచన చేశారు... దీని కోసం ఓ కమిటీని వేశారు. ఎన్టీఆర్ హయాంలోనే వెలిగొండ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. 1995లో ప్రకాశం జిల్లా పర్యటనకు ఎప్పుడు వచ్చినా వెలిగొండ ప్రాజెక్టు గురించే అడిగేవాళ్లు. వరద వస్తే.. ఆ జలాలను మళ్లిస్తే ఆ నీళ్లతో తాము జీవనం సాగిస్తామని ఇక్కడి రైతులు చెప్పేవారు. 1996లో వెలిగొండకు శంకుస్థాపన చేశాం. వెలిగొండ ప్రాజెక్టుకు ప్రస్తుత లెక్కల ప్రకారం రూ.10,580 కోట్లు ఖర్చు అవుతుంది. ఇప్పటి వరకు రూ.6,736 కోట్లు ఖర్చు చేశాం... ఇంకా రూ.3,844 కోట్లు ఖర్చు పెట్టాలి. రూ.1,932 కోట్లు తొలి విడతలో ఖర్చు పెట్టాలి... రూ.1906 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉంది. 2024లో ప్రభుత్వం వచ్చాక రూ.759 కోట్లు ఖర్చు చేశాం... నిర్వాసితుల కోసం రూ.905 కోట్లు మంజూరు చేసి రూ.300 కోట్లు విడుదల చేశాం. ప్రస్తుతం బ్యాంకులకు శెలవులు ఉన్నందున మరో రెండు రోజుల్లో నిర్వాసితుల ఖాతాల్లో ఆర్ అండ్ ఆర్ డబ్బులు జమ అవుతాయి. ఆర్థికంగా ఇబ్బందులున్నాయి... అయినా వెలిగొండ సహా వివిధ ప్రాజెక్టులను ప్రాధాన్యతల వారీగా పూర్తి చేస్తున్నాం."అని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రాజెక్టు కోసం త్యాగాలు చేసిన రైతులు, నిర్వాసితుల జీవితాలు మెరుగ్గా ఉంటాయి. 2,351 మంది నిర్వాసితులకు రూ.300 కోట్లు జమ చేస్తున్నాం. కలనూతల, సుంకేశుల, చింతలముడిపి, బుడుంచెర్ల, కాటంరాజు తండా, సాయిరాం నగర్, మెట్టి గొంది, బసవాయిపల్లి, లక్ష్మీపురం, అక్కచెరువు, గొట్టిపాడు గ్రామాల నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ నిధులు ఇస్తున్నాం. మంత్రి నిమ్మల రామానాయుడు వెలిగొండ ప్రాజెక్టు వద్దే ఉంటున్నారు. టన్నెల్లోకి వెళ్తున్నారు. గత పాలకుల నిర్వాకం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి... రాష్ట్రం విధ్వంసమైంది. శాంతి భద్రతలకు తీవ్రమైన విఘాతం కలిగించేలా వ్యవస్థలను నిర్వర్యం చేశారు. పరిశ్రమలను తరిమేశారు.. పెట్టుబడులు రాకుండా అడ్డుకున్నారు... అప్పుల భారాన్ని పెంచారు. గడచిన ప్రభుత్వం వెలిగొండ పనులు చేపట్టి ఉంటే నీళ్లు ఎప్పుడో వచ్చేవి. కూటమి ప్రభుత్వం వచ్చాకే పెద్ద ఎత్తున పనులు చేపట్టాం. గత పాలకులు వెలిగొండ ప్రాజెక్టు విషయంలో డ్రామాలాడారు.. మోసం చేశారు. మోసం చేయడంలో గొడ్డలి పార్టీ దిట్ట.. కళ్లార్పకుండా అబద్దాలు చెబుతారు... తేరుకునేలోపే మోసం చేసేస్తారు. మోసాలు ఎలా చేస్తారో.. ప్రజలను ఏ విధంగా ఏమారుస్తారోననే విషయంపై అవగాహన కల్పించేందుకు గొడ్డలి పార్టీ చర్యలను వివరిస్తూ మ్యూజియంలో పెట్టాలి. గొడ్డలి పార్టీకి బుద్ది చెప్పాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ శ్రీనివాసులు రెడ్డి సహా జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, నేతలు పాల్గొన్నారు.

## పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే వారికే పదవులు

-మొదటిపేజీ తరువాయి

అని పవన్ అన్నారు. కమిటీల ఎంపికపై కొందరు విమర్శలు చేస్తున్నారని, అది సరికాదని తెలిపారు. ఎన్నేళ్లుగా కష్టపడుతున్నారనే దాన్ని బేరీజు వేసుకునే ఎంపిక జరిగిందన్నారు. కమిటీలో ఉన్నవారికి త్వరలోనే విధివిధానాలు అందిస్తామన్నారు.

**ఏ ఉద్యమమైనా కొత్త తరానికి విస్తరించాలి**

క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని పవన్ దృష్టికి తేవాలన్నారు. ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న వారిని గుర్తించాలని, అటువంటి కార్యకర్తలను నాయకత్వం గుర్తించకపోతే ఎలా? అని పవన్ హితవు పలికారు. కార్యకర్త ఎదిగేందుకు మనమంతా సాయం చేయాలని, నిజమైన కార్యకర్తలపై ప్రేమ, అభిమానం చూపించాలన్నారు. పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించే వారికి గుర్తింపు ఇస్తామన్నారు. పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే వారికి మరిన్ని పదవులు వస్తాయని స్పష్టం చేశారు. జనసేన పార్టీలో 18 వేలమంది సాధక్‌లు ఉన్నారన్నారు. ఏ ఉద్యమమైనా కొత్త తరానికి విస్తరించాలని, లేకుంటే ఎదుగుదల ఉండదని పవన్? తెలిపారు. తాను? చెప్పినట్లు ముందుకెళ్తే జనసేనకు కోటిమంది సభ్యులు ఉండేవారని, పార్టీ మహావృక్షంగా ఎదిగితే ఆ కొమ్మలపై మీరు కూర్చోవచ్చని పవన్ కల్యాణ్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. 'కులాలతో రాజకీయాలు చేయను. చేయబోను. పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు దక్కుతాయి. అన్ని కులాలను కలుపుకుని వెళ్తేనే మనుగడ సాధించగలం. నేనెప్పుడూ కులాలను రాజకీయాలకు పెట్టుబడి పెట్టను. క్షేత్రస్థాయిలో పనిచేసే వారి వివరాలు ఎప్పటికప్పుడు సేకరిస్తాం. సమాచారాన్ని పారదర్శకంగా సేకరించడమే కమిటీల బాధ్యత. దేశవ్యాప్తంగా ఎస్టీ, ఎస్సీ, బీసీల పేరుతో హాస్టళ్లు ఉండకూడదు. పిల్లలందరికీ ఒకటే హాస్టల్ ఉండాలని కోరుకుంటున్నా. కులాలను కలపడం తప్ప విడగొట్టడం నాకు రాదు.' -పవన్ కల్యాణ్, జనసేన పార్టీ అధినేత?

**సంక్షేమంపైనే ఆధారపడితే ఓట్లు రావు**

వైఎస్సార్సీపీ నేతలు ఎప్పుడూ వ్యక్తిగతంగా దూషిస్తారని పవన్ ధ్వజమెత్తారు. 11 సీట్లు వచ్చినా వారు అలాగే మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. సంక్షేమంపైనే ఆధారపడితే ఓట్లు రావని అభివృద్ధి కూడా చేయాలని సూచించారు. అందుకే వైఎస్సార్సీపీ బటన్ నొక్కినా ఓట్లు రాలేదని పవన్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులు సరిగా పనిచేయకే ప్రజలు ప్రైవేటుకు వెళ్తున్నారని, అందుకే ప్రభుత్వ వ్యవస్థలను బలోపేతం చేయాలని పదేపదే చెబుతున్నానన్నారు. కేంద్రం జల్‌జీవన్ మిషన్ నిధులిచ్చినా పనులు చేయాల్సింది రాష్ట్రాలేనని గుర్తు చేశారు.

**కులం వెనుక దాక్కోవద్దు**

50 శాతం ఉన్న బీసీలకు ఒకరు ఇచ్చేదేంటి, కలిసి ఉంటే వాళ్లే ఇతరులకు ఇవ్వొచ్చు అని పవన్ అన్నారు. కులం అనే భావన ఎప్పుడూ ఇంటిగడప లోపలే ఆగాలని, గడప దాటాక మన సంస్కృతి, భాష, ధర్మం పాటించాలని సూచించారు. కృష్ణలంకలో చనిపోయిన రౌడీకి కులం అంటగట్టడమేంటని ప్రశ్నించారు. సాయికృష్ణ తల్లి బాధను అర్థం చేసుకోగలనన్నారు. తనను తిట్టేవాళ్లలో ఎక్కువమంది కాపు నాయకులే ఉన్నారని, ఎవరి భుజంపై తుపాకీ పెట్టి కాలుస్తున్నారో అందరూ చూస్తున్నారని వివరించారు. ఇష్టం వచ్చినట్లు తిట్టి, నేరాలు చేసి, కులం వెనుక దాక్కోవద్దని హెచ్చరించారు.

## ఫేస్‌బుక్ కామెంట్‌కు కిడ్నాప్, హత్యాయత్నం..

-మొదటిపేజీ తరువాయి

"నారా లోకేశ్, పవన్ కల్యాణ్‌లను తిరుపతిలో అడుగుపెట్టనివ్వం" అని ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు. దీనిపై స్పందించిన తాను.. "ఇది రాచరిక పాలన కాదు, ప్రజాస్వామ్యం. ఎవరైనా ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చు... మీరు నందలూరు నుంచి తిరుపతి వెళ్లలేదా?" అని కామెంట్ పెట్టినట్టు వెల్లడించారు. ఈ కామెంట్‌ను మనసులో పెట్టుకున్న భూమన అనుచరుడు రాజు మరికొందరితో కలిసి జూన్ 11న రాజంపేటలోని హరిత హోటల్ వద్ద తనపై దాడి చేసి, బలవంతంగా కారులో కిడ్నాప్ చేశారని మణి ఆరోపించారు. కారులోనే తన నాలుక కోసి, చేతి నరాలు కట్ చేసి, కళ్లపై రాళ్లతో కొట్టి చంపేందుకు ప్రయత్నించారని బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దాడి చేస్తున్న సమయంలో నిందితులు నాటి ఎమ్మెల్యే భూమనకు, ఆయన కుమారుడికి వీడియో కాల్ చేసి చూపించగా.. అవతలి నుంచి "వీడిని బాగా కొట్టి, చంపేసి అలిపిరి అడవిలో పారేయండి" అని ఆదేశాలు ఇచ్చారని మణి సంచలన ఆరోపణలు చేశారు. అయితే, పోలీసులు తమను వెతుకుతున్నారని తెలిసి నిందితులు పరారయ్యేందుకు ప్రయత్నించగా, చిట్వేలి వద్ద పోలీసులు వారిని పట్టుకుని తనను రక్షించారని తెలిపారు. అయితే అసలు కథ ఇక్కడే మొదలైందని, నిందితులను మన్నూరు పోలీస్ స్టేషన్‌కు తరలించగానే నాటి వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి డీఎస్పీకి ఫోన్ చేశారని, దీంతో నిందితులకు వెంటనే స్టేషన్ బెయిల్ ఇచ్చి, రాత్రి 2 గంటలకు పోలీస్ సెక్యూరిటీతో తిరుపతికి పంపించేశారని మణి ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తర్వాత, చావుబతుకుల మధ్య ఉన్న తనపైనే పోలీసులు అక్రమ కేసులు పెట్టారని, తన భార్యను, 3 ఏళ్ల కుమారుడిని పోలీస్ స్టేషన్‌లో 4 గంటల పాటు అక్రమంగా నిర్బంధించారని వాపోయారు. ఈ అన్యాయంపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆయన హోంమంత్రిని కోరారు.

# రాజధాని అమరావతి అభివృద్ధి చెందుతున్నందుకు ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి కుట్రలు

## అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు

## ఎన్ని కుట్రలు చేసినా అమరావతిని అడ్డుకోలేరు

## గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు



**రాయచోటి జూన్ 27 ప్రజా జ్యోతి** రాజధాని అమరావతిపై జగన్మోహన్ రెడ్డి ఓర్వలేక ఆయనకు నిద్ర పట్టక అమరావతిని అడ్డుకోవాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని గాజుల ఖాదర్ బాషా తీవ్రంగా దుయ్యబడ్డారు శనివారం నాడు మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతిని ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డి ఎన్ని అడ్డంకులు సృష్టించిన నిర్మించి తీరుతారని అమరావతి అభివృద్ధిని జగన్మోహన్ రెడ్డి అడ్డుకోలేరని గాజుల ఖాదర్ భాషా తెలిపారు రైతులపై కమిటీ పేరుతో రౌడీయిజం చేసేందుకే వైసీపీ నేతలు అమరావతికి వెళ్లారని కచ్చితంగా రౌడీ మూకలు అమరావతి రైతులపై దాడి చేశారని చెప్పారు వైసీపీ నేతలకు అమరావతికి పర్యటించే అర్హత కూడా లేదని వారు రైతులను పరామర్శించేందుకు వెళ్లారా? లేదా రౌడియి జం చేసేందుకు వెళ్లారా అని చెప్పి గాజుల ఖాదర్బాషా సూటిగా ప్రశ్నించారు వైసీపీ నేతలు వెళితే సమస్య వస్తుందని పోలీసు వారు తెలిపిన కూడా గొడవలు సృష్టించాలి అని వైసిపి నాయకులు ఒక పక్కా ప్లాన్ తో అక్కడికి వెళ్లారని అమరావతి నీ 2027 నాటికి పూర్తి చేయాలని అహర్నిశలు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కష్టపడుతున్నారని ఆనాడు మూడు రాజధానుల పేరిట డ్రామా ఆడారని ఇప్పుడు కూడా మావిగన్ అని రాజధానికి ఎలా వెళ్తారు అని ప్రశ్నించారు అమరావతి పూర్తయితే వైసిపి నాయకులు ప్రజలలో అభాసుపాలు కాక తప్పదని వైసీపీ నాయకులు చేస్తున్న కుట్రలకు అక్కడి రైతులు అగ్రహంతో ఉన్నారని వైసీపీ ప్రభుత్వంలో రైతులకు అనేక రకాలుగా చుక్కలు చూపించారని వారిపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టి లాఠీలు జులిపించి ఇవన్నీ చేసి సిగ్గు లేకుండా ఎలా వెళ్తారు అని చెప్పి తీవ్రంగా దుయ్యబట్టారు రైతులు స్వచ్ఛందంగా అమరావతి రాజధాని కొరకు 34,000 వేల ఎకరాలు ఉచితంగా ఇస్తే ఓర్వలేక తప్పుడు ప్రకటనలు ఇస్తున్నారని తెలిపారు ప్రతి మాటకు ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్తారని చెప్పారుఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ఖాదర్ మోహిద్దీన్ మరియు అబ్దుల్ రోఫా ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 30న “చలో విజయవాడ”ను విజయవంతం చేద్దాం

## రైతులు, కౌలు రైతుల సమస్యలు పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదాం

## ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి



**మదనపల్లె జూన్ 27 ప్రజా జ్యోతి** రాష్ట్రంలోని రైతులు, కౌలు రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. సాగు ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్నా, పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. ప్రకృతి వైపరీత్యాలు, పంట నష్టాలు, అప్పుల భారంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతలు, కౌలు రైతుల సమస్యలు పరిష్కారం కోసం జూన్ 30వ తేదీన చలో విజయవాడ కార్యక్రమంలో రైతులు, కౌలు రైతులు వేలాది గా పాల్గొని విజయవంతం చేద్దామని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి కోరారు. శనివారం చలో విజయవాడ కార్యక్రమం కరపత్రాలు మదనపల్లి టమోటా మార్కెట్ యార్డు వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కాక రైతాంగం తీవ్ర నిరాశకు గురైంది. ఈ పరిస్థితుల్లో రైతులు, కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూన్ 30న ఉదయం 10 గంటలకు విజయవాడ ధర్నా చౌక్ లో నిర్వహించే “చలో విజయవాడ” మహాధర్నాను జిల్లాలో రైతాంగం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే రైతాంగ సమస్యలపై స్పందించి, రైతులకు క్వింటాల్‌కు ?2 లక్షల వరకు రుణమాఫీ చేయాలి. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించి అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి. పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధర హామీ ఇవ్వాలి. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సి2ం50 శాతం ధర అమలు చేయాలి. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు తక్షణమే పూర్తి పరిహారం చెల్లించాలి. అలాగే రైతు భరోసా నిధులను పెంచాలి, పంట బీమా సక్రమంగా అమలు చేయాలి, ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించాలి. వ్యవసాయ కూలీలకు ఉపాధి, ఉపాధి హామీ పనిదినాలు పెంచాలి. రైతు వ్యతిరేక విధానాలను విరమించి వ్యవసాయ రంగాన్ని ఆదుకునే చర్యలు ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని జూన్ 30 “చలో విజయవాడ” కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తిరుమల, దేవా రైతులు వెంకటరమణ, భాస్కర్, నర్సింహులు, కుమార్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలు జనసేన పార్టీ బలోపేతానికి అలుపెరగని కృషి చేస్తున్న సీనియర్ నాయకులు బసా చిట్టిబాబు




**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు, జూన్ 27:జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో, పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్న సీనియర్ నాయకులు బసా చిట్టిబాబు సేవా నిరతి ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది. మొదటి నుండి పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ, నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉంటూ ఆయన ప్రజల మన్ననలు పొందుతున్నారు.

### పవన్ కళ్యాణ్ ఆశయాలే శ్వాసగా..

పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా, జనసేన జెండాను గుండెలకు హత్తుకుని నడిచిన నిబద్ధత గల నాయకుడు బసా చిట్టిబాబు. పవన్ కళ్యాణ్ 'ఏడు సిద్ధాంతాలను' ప్రతి ఇంటికీ చేర్చడమే ధ్యేయంగా ఆయన ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా జనాలను సమీకరించి, కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఆయన శైలి ప్రత్యేకమైనది.

### ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

స్థానిక సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే చిట్టిబాబు సామాన్య ప్రజలకు ఏ కష్టం వచ్చినా “నేనున్నానంటూ” భరోసా ఇస్తున్నారు. గొల్లప్రోలు పరిధిలోని మౌలిక వసతుల కల్పన, తాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి అనేక ప్రజా సమస్యలపై అధికారులతో చర్చించి , వాటి పరిష్కారానికి ఎంతో కృషి చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేదవానికి అందేలా చూడటంలో ఆయన నిరంతరం శ్రమిస్తున్నారు.

### కార్యకర్తలకు అండగా 'ఒక కుటుంబ పెద్ద

'పార్టీ కార్యకర్తలను కేవలం అనుచరుల్లా కాకుండా, తన సొంత కుటుంబ సభ్యుల్లా ఆదరించడం చిట్టిబాబు లోని గొప్ప సంస్కారం. కార్యకర్తలకు ఏ చిన్న ఆపద వచ్చినా అర్ధరాత్రి అయినా సరే స్పందించి, వారికి వెన్నుముకలా నిలబడుతున్నారు. వారిని ఉన్నత మార్గంలో నడిపించడంలో, పార్టీలో సమన్వయాన్ని పెంపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. నిబద్ధత, నిజాయితీ కలిగిన ఆయన లాంటి సీనియర్ నాయకుల నాయకత్వం గొల్లప్రోలు జనసేన పార్టీకి ఒక పెద్ద బలం.

### మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

: పార్టీ శ్రేణుల ఆకాంక్షరాబోయే రోజుల్లో బసా చిట్టిబాబు రాజకీయంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజా సేవలో ఇంకా ముందుండాలని పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు మరియు అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో ఆయనకు పార్టీలో మరియు ప్రభుత్వంలో తగిన గుర్తింపు లభించాలని, గొల్లప్రోలు ప్రాంత అభివృద్ధికి ఆయన నాయకత్వం ఎంతో అవసరమని స్థానిక ప్రజలు కొనియాడుతున్నారు.

## పోలియో చుక్కలు పిల్లలకు తప్పకుండా వేయించాలి.



**డోన్ ప్రజా జ్యోతి జూన్ 27** స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ సర్కిల్ వరకు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు, డాక్టర్ మహర్షి ల ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో కలసి పోలియో చుక్కల కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చెన్నకేశవులు, మహర్షి మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని మరియు పోలియో రహిత సమాజం కోసం అందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. దేశవ్యాప్తంగా జూన్ 28న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఆశా వర్కర్లు , మరియుసిబ్బంది పాల్గొన్నారు,

## గోకవరం మండలంలో పల్స్ పోలియోకు సర్వం సిద్ధం.

**జూన్ 28న 40 బూత్‌లలో 6,392 మంది చిన్నారులకు పోలియో చుక్కలు.**

**0--5 ఏళ్ల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించండి: డా. తిరన్**




**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 27::**“ పల్స్ పోలియో కార్యక్రమం” ది.28 జూన్ ఆది వారం గోకవరం మండలం లోని నిర్దేసించిన అన్ని బూత్ లలో జరుగుటకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జి. కొత్తపల్లి వైద్యులు డా. తిరన్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని అన్నిగ్రామాలలో నూ 6,392 మంది 5 సం. లోపు పిల్లలకు 40 బూత్స్ ఏర్పాటు చేసారని మరియు 2 మొబైల్ వాహనాలు ట్రాన్సిట్ 3 సెంటర్స్ లోను వైద్య సిబ్బంది 170మంది ని ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. కావున అందరూ తమ 0 నుండి 5 సం. లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఈ కార్యక్రమం మొదటి రోజు బూత్ లో చుక్కలు వేస్తారని రెండవరోజు మూడవ రోజు ఇంటింటికీ తిరిగి మార్కింగ్ వేసి మిగిలిన పిల్లలకు వేస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకొని పిల్లలలో అంగవైకల్యం నకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు.

## గిరిజన భూముల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తప్పవు.

**ఎమ్మెల్యే ఎంజీ ఆర్.**



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** గిరిజన,దళిత,ప్రభుత్వ భూముల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తప్పవు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం మండలం,సవర సిద్ధమనుగు గ్రామంలో గిరిజన భూములు ఆక్రమణల ఫిర్యాదుపై శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఈరోజు తమ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు పాతపట్నం మండలం,సవర సిద్ధ మణుగు గ్రామ పరిధిలో గిరిజనులకు సంబంధించిన భూములను కొందరు తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి తప్పుడు రిజిస్ట్రేషన్ లు చేసుకున్నారని పిర్యాదులు మరియు ఆరోపణలు రావడంతో ఈరోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంబంధిత భాదిత రైతులు,గ్రామస్థులు అలాగే రెవెన్యూ,పోలీస్,గిరిజన సంఘ నాయకులతో కలసి సమీక్ష నిర్వహించిన పాతపట్నం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రైవిలేజ్ కమిటీ మెంబెర్ మామిడి గోవిందరావు గిరిజన రైతులకు సంబంధించిన పత్రాలను పరిశీలించిన అనంతరం పూర్తి దర్యాప్తు నిర్వహించి గిరిపుత్రులకు న్యాయం చేయాలని అధికారులకు ఆదేశించారు అలాగే నియోజకవర్గంలో ఎక్కడైనా దళిత,గిరిజన,వెనుక బడిన వర్గాలకు చెందిన భూములు మరియు ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రంపచోడవరం నియోజకవర్గంపై జనసేన ప్రత్యేక దృష్టి

**పార్టీ బలోపేతానికి కార్యాచరణ**

**సమాచార సేకరణ సభ్యులు**

**బేడే సతీష్**






**చింతూరు, జూన్ 27: ప్రజాజ్యోతి** అరకు పార్లమెంట్ పరిధిలోని రంపచోడవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా సమాచార సేకరణ కమిటీ సమావేశం విజయవాడ లో నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు విశాలాక్షి, వరలక్ష్మి, అప్పారావుతో పాటు సమాచార సేకరణ కమిటీ సభ్యుడు సతీష్ బేడే కీలకంగా పాల్గొని పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభించేలా, వారిని నాయకత్వ స్థాయికి తీసుకెళ్లే విధంగా కార్యాచరణ రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. కార్యకర్తల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి పార్టీ అధిష్ఠానానికి అందించే బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని చర్చించారు. ఈ సందర్భంగా సతీష్ బేడే మాట్లాడుతూ, పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి కార్యకర్త వివరాలు పార్టీ దృష్టికి చేరేలా సమాచార సేకరణ ప్రక్రియను పటిష్ఠంగా చేపడతామని తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గంలో జనసేనను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్తతో సమన్వయంగా పనిచేస్తామని చెప్పారు. సంప్రదించవలసిన మొబైల్ నంబర్ 9676610098 రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలమైన నాయకత్వంతో ముందుకు తీసుకెళ్లేందుకు పవన్ కళ్యాణ్ ఇచ్చిన దిశానిర్దేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రంపచోడవరం నియోజకవర్గ సీనియర్ నాయకులు తాటికొండ రాజేంద్ర, గుర్రం సాయి, కోడె రవిబాబు, విష్ణు, పోతురాజు తదితరులు పాల్గొన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలకు గుర్తింపు కల్పించడం, సమర్థవంతమైన నాయకత్వాన్ని తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## వేలేరుపాడు వై ఎస్ ఆర్ సిపి యువజన మండల అధ్యక్షులుగా గేరా చక్రవర్తి ( బాబీ ) నియామకం



**వేలేరుపాడు : 27 జూన్ వేలేరుపాడు :ప్రజాజ్యోతి రిపోర్టర్** వేలేరుపాడు వైసీపీ యువజన మండల అధ్యక్షులుగా గేరా చక్రవర్తినీ నియమించినట్లు మండల కన్వీనర్ కేసగాని శ్రీనివాస రావు తెలిపారు.పార్టీ యువజన విభాగం లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చక్రవర్తిని నియమించడం పై హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు. యువ కార్యకర్త ల ఐక్యత తో మండలంలో నెలకొన్న సమస్యలును పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే తెల్లం బాల రాజు, సీనియర్ నాయకులు కామినేని వెంకటేశ్వర రావు లకు ధన్యవాదాలు తెలిపారు.

## కళాకారుల సంక్షేమ సంఘం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీ ఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** స్వర్గీయ డి.వి సుబ్బారావు కళాకారుల సంక్షేమ సంఘం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గంలోని జిఎంఆర్ కన్వెన్షన్స్ వేదిక లో శనివారం నిర్వహించిన స్వర్గీయ డి.వి సుబ్బారావు కళాకారుల సంక్షేమ సంఘం ప్రథమ వార్షికోత్సవం మరియు యడ్ల గోపాలరావు 6000 ప్రదర్శనల పూర్తి చేసిన సందర్భం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమనికి కళకారుల ఆహ్వానం మేరకు హాజరై పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళారంగానికి విశిష్ట సేవలు అందిస్తున్న కళాకారులను ఎమ్మెల్యే అభినందించి, సన్మానించారు కళలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.కళాకారుల సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.సంఘం సభ్యులు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసి,ఆయన చేస్తున్న సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కళాకారులు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పైకి.. బోరింగ్ కిందకు!

**దశాబ్దాల నాటి చేతిపంపుతో గ్రామస్థుల ఇబ్బందులు**

**రహదారి ఎత్తు పెరగడంతో పాతాళానికి చేతిపంపు**

**జిల్లేడు పొదలతో దుర్భరంగా మారిన పరిసరాలు**

**బోరింగ్‌ను పైకి లేపాలని అధికారులకు గ్రామస్థుల విజ్ఞప్తి**



**ఎటపాక, జూన్ 27 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గన్నవరం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న దశాబ్దాల నాటి చేతిపంపు ప్రస్తుతం స్థానికులకు తీవ్ర ఇబ్బందులకు కారణమవుతోంది. ఒకప్పుడు గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చిన ఈ బోరింగ్.. కాలక్రమేణా రహదారి ఎత్తు పెరగడంతో రోడ్డు కంటే చాలా కిందకు ఉండిపోయింది. దీంతో నీరు తోడుకోవడం కష్టసాధ్యంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెయిన్ రోడ్డు వద్ద నివసిస్తున్న కుటుంబాలకు ఇప్పటికీ ఈ చేతిపంపే ప్రధాన తాగునీటి వనరు. అయితే నీటి కోసం రహదారి నుంచి కిందకు దిగాల్సి వస్తుండటంతో, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు నీళ్లు తీసుకెళ్లేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

**పెరిగిన పిచ్చిమొక్కలు.. ప్రమాదాలకు ఆస్కారం:**

ఇదిలా ఉండగా, బోరింగ్ చుట్టూ జిల్లేడు చెట్లు, పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగిపోవడంతో అక్కడికి వెళ్లేందుకు ప్రజలు భయపడుతున్నారు. ముళ్లపొదలు పెరగడంతో పరిశుభ్రత లోపించడమే కాకుండా, పాములు లేదా ఇతర ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామస్థుల డిమాండ్:**

"ఈ బోరింగ్ ఎన్నో ఏళ్లుగా మాకు ఉపయోగపడుతోంది. కానీ రోడ్డు ఎత్తు పెరగడంతో ఇది కిందకు వెళ్లిపోయింది. చుట్టూ జిల్లేడు పొదలు పెరిగి పరిస్థితి మరింత దయనీయంగా మారింది. అధికారులు వెంటనే స్పందించి చేతిపంపును రహదారి స్థాయికి పైకి లేపాలి. అలాగే పిచ్చిమొక్కలను తొలగించి మాకు సౌకర్యవంతంగా తాగునీరు అందేలా చూడాలని." ఈ సమస్యపై గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని.. చేతిపంపు ఎత్తును పెంచి, పరిసరాలను శుభ్రపరిచి తాగునీటి ఇబ్బందులు తీర్చాలని గన్నవరం ప్రధాన రహదారి వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆదివాసీ విద్యార్థులకు విద్య అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** రేసలైజేషన్ ద్వారా గిరిజన ఆశ్రమ పాఠశాల మూసివేసే ప్రక్రియ నిలుపుదల చేయాలి గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఇచ్చిన మెమోను తక్షణమే రద్దు చేయాలి తక్షణమే గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ చట్టపరమైన చర్యలు తీసుకొని బదిలీ చేయాలి.ఆదివాసి విద్యార్థులకు విద్య అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి పాతపట్నం ఎమ్మెల్యే గోవింద కి వినతిపత్రం అందజేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ.యోగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యకు దూరంగా కొండ కోనల్లో నివసిస్తున్న ఆదివాసీలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన విద్య చట్టం తీసుకుని వచ్చి ప్రతి ఆదివాసి గ్రామంలో స్కూల్ ఏర్పాటు చేసి ఆదివాసి విద్యార్థులకు విద్య అందించినటువంటి పథకం నేడు నిర్వీర్యం చేయడానికి అధికారులు చూస్తున్నారు.కొంతమంది అధికారులు కూటమి ప్రభుత్వనికి చెడ్డ పేరు తేవాలని ఉద్దేశంతోనే గిరిజన విద్యార్థులకు విద్యానించకుండా చేస్తూ వారి ఇష్టానుసారంగా వారికి నచ్చిన విధంగా మెమోలు జారీ చేస్తూ ఆదివాసి విద్యార్థులు పూర్తిగా విద్యకు దూరం చేస్తున్నారు.ఆలా జరిగితే మీ నియోజకవర్గంలో సవరసిద్ధమునుగు, బైదలాపురం,గొట్టిపల్లి,గిరిజన ఆశ్రమ పాఠశాలలు మునివేసే ప్రమాదం ఉంది.ఇలాంటి తప్పుడు మెమోలు జారీ చేసిన అధికారులను తక్షణమే చట్టపరిమైన చర్యలు తీసుకొని తక్షణమే గిరిజన సంక్షేమశాఖ నుంచి మెమో జారీ చేసిన అధికారిని బదిలీ చేయాలని,ఐటీడీఏ పరిధిలో ఉన్నటువంటి 47 ఆశ్రమ పాఠశాల యధా విధంగా పాత పద్ధతిలో కొనసాగించాలని,ఇప్పటికే కొంతమంది విద్యార్థులను తల్లిదండ్రులు అనుమతి లేకుండా వాళ్ళనిష్టాసారంగా వేరే దగ్గర స్కూలుకు జాయినింగ్ చేశారని ఇలా అయితే గిరిజన విద్యార్థుల డ్రాప్ అవుట్ అయ్యే ప్రమాదం ఉందని ఆలా జరగకుండా తిరిగి పాత పద్ధతిలో పాత స్కూల్లో జాయినింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పాతపట్నం శాసనసభ్యులకు గోవిందా కి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ.యోగి,జిల్లా కార్యదర్శి బైదాలాపురం సింహాచలం, మెలియాపుట్టి మండల అధ్యక్షులు గణేష్,కమిటీ సభ్యులు వాసు,సవర సిద్ధమునుగు గ్రామస్తులు కలిసి వినతి పత్రం అందించారు.

# రైతన్న మీకోసం"



**డోన్ ప్రజా జ్యోతి జూన్27** నంద్యాల జిల్లాడోన్ మండలంలోని యు.కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనఎమ్మెల్యే కోట్లజయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, రైతు సంక్షేమం మరియు వ్యవసాయాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతిలో విత్తనాలు వేయడం వల్ల తొలి వర్షాలతోనే పంట వేగంగా మొలకెత్తి, సాగు ఆలస్యం తగ్గడంతో పాటు దిగుబడి పెరిగే అవకాశాలు మెరుగుపడతాయని రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, శాస్త్రీయ సలహాలను పాటించి ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలనిప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక మార్గదర్శకాలు మరియు రైతు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి రైతుకు అండగా నిలుస్తోందని డోన్ నియోజకవర్గంలోని ప్రతి రైతు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు అన్ని విధాలా సహకరిస్తా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమమునకు వ్యవసాయ శాఖ డోన్, వీ. సునీత, డోన్ ప్రాంతీయ పశువైద్యశాల నాగరాజు, డోన్ ఎంపీడీవో వెంకటేశ్వర రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు ఓబులాపురం శేషారెడ్డి,ఖ. కొత్తపల్లి నాయకులు రంజిత్, ఖ. కొత్తపల్లి పశువైద్యాధికారి ఖ. పద్మావతి దేవి,ాజూా మధు, సులోచన, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రంగారెడ్డి, మనోహర్, లోకేష్ పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమావేశ ప్రాంగణంలో గురించి ప్రదర్శన నిర్వహించడం అయినది మరియు విత్తన గుళికలు తయారు చేయు విధానం గురించి రైతులకు వివరించడమైనది. డా. నాగరాజు ాణ మాట్లాడుతూ వలన కలిగే లాభాలు: ఉపయోగకరమైన సూక్ష్మజీవుల వృద్ధి మరియు నేల సారం పెరుగుదల, పశుగ్రాసాల సాగు, పాల ఉత్పత్తి పెరుగుదల, స్వల్పకాలిక మిశ్రమ పంటల వలన చీడపీడల ప్రభావం తగ్గుదల, ఏడాది పొడవునా భూమి పంటలతో కప్పబడి ఉండటం వలన తదుపరి ప్రధాన పంటకు అనుకూలం, ఆహార భద్రతతో పాటు అధిక ఆదాయం, అంతర పంటల సాగుకు అనుకూలం అని రైతులకు వివరించారు.

## బాధిత కుటుంబలను మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పరామర్శ





**ఆముదాలవలస, ప్రజాజ్యోతి న్యూస్:**ఆమదాలవలస నియోజకవర్గానికి సంబంధించి సరుబుజ్జిలి, ఆమదాలవలస పొందూరు జి సిగడాం మండలాలలో శనివారం పలు ఆత్మీయ పరామర్శలలో మాజీ స్పీకర్ , వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీకాకుళం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం పాల్గొన్నారు. సరుబుజ్జిలి మండలం పెద్ద వెంకటాపురం గ్రామంలో వైయస్సార్ పార్టీ నాయకులు జల్లు చిన్నయ్య,ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామానికి చెందిన పేడాడ పెంటయ్య, పొందూరు మండలం తోలాపి గ్రామంలో పప్పల లక్ష్మణరావు ,కోటిపల్లి గ్రామంలో వైయస్సార్ పార్టీ కార్యకర్త లోట్టి కేశవరావు భార్య పైడితల్లి ,అదేవిధంగా జి సిగడాం మండలం సంతవురిటి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంటలెక్చువల్ కార్యదర్శి పిల్లల రామకృష్ణ సోదరుడు పిల్లల అప్పన్న ఇటీవల మృతి చెందారు. ఆయా కుటుంబాలను శనివారం తమ్మినేని సీతారాం పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబాలను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతిని తమ్మినేని తెలిపారు. పరామర్శించిన వారిలో తమ్మినేని తో పాటు రాష్ట్ర పార్లమెంట్ కార్యదర్శి వైఎస్సార్సీపీ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు (లక్ష్మణరావు) రణస్థలం ఎంపీపీ, శ్రీకాకుళం నియోజకవర్గ పరిశీలకులు పిన్నింటి సాయికుమార్, రణస్థలం జడ్పిటిసి సీతారాం, పలాస నియోజకవర్గ పరిశీలకులు ఎన్ని ధనుంజయ్ ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన సదస్సు వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన శక్తి టీమ్ మరియు పోలీసులు

**తూర్పు గోదావరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ డి. నరసింహ కిషోర్, (ఐ పి ఎస్) గారి ఆదేశాల మేరకు, డీఎస్పీ శ్రీ సి హెచ్. జీవన గారి పర్యవేక్షణలో శక్తి టీమ్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.**



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 27::**నార్త్ జోన్ శక్తి టీమ్ పోలీసులు, మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు శక్తి టీమ్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ వీధుల్లో చేపట్టిన ఈ సదస్సు లో పోలీసులు, శక్తి టీమ్ ఎ యస్ ఐ రామక్రిష్ణ వారి టీమ్ సభ్యులు, గ్రామస్థులు, యువత పాల్గొని మహిళల రక్షణ, బాలల భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ డి. నరసింహ కిషోర్, (ఐ పి ఎస్) గారి ఆదేశాల మేరకు, డీఎస్పీ శ్రీ సి హెచ్. జీవన గారి పర్యవేక్షణలో శక్తి టీమ్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, బాలికలు వేధింపులు, గృహహింస, సైబర్ నేరాలు, బాలలపై జరిగే నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-112, మహిళల సహాయానికి 181, చిన్నారుల సహాయానికి 1098 సైబర్ క్రైమ్ 1930, గంజాయి, మత్తు మందులు అలవాటు పడిన ఎడల 1972, ఎస్ ఓ ఎస్ హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. అలాగే శక్తి యాప్, ద్వారా పోలీసులను సులభంగా సంప్రదించవచ్చని వివరించారు.ప్రజల సహకారంతోనే మహిళలు, చిన్నారులకు సురక్షిత వాతావరణం కల్పించడం సాధ్యమవుతుందని, ఏదైనా సమస్య ఎదురైతే నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, శక్తి టీమ్ సభ్యులు, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.నార్త్ జోన్ శక్తి టీమ్, తూర్పు గోదావరి జిల్లా.

# చినుకు కోసం రైతన్నల ఎదురుచూపులు

**వర్షం కోసం ఆకాశం వైపు ఆశగా చూస్తున్న అన్నదాతలు**



**కంబదూరు జూన్ 27:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. తొలి ముంగారు వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులు పొలాలను సిద్ధం చేసుకుని, విత్తనాలను శుద్ధి చేసి సాగుకు సన్నద్ధంగా ఉన్నప్పటికీ వరుణుడు మాత్రం కరుణ చూపడం లేదు.దవర్షాలు కురిస్తే కంది, వేరుశనగ, జొన్న, సజ్జలతో పాటు ఇతర పంటలను సాగు చేయాలని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే ఆకాశంలో మేఘాలు కనిపిస్తున్నప్పటికీ చినుకు కూడా నేలను తాకకపోవడంతో రైతుల ఆశలు ఆవిరవుతున్నాయి. ఒకవైపు భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటుతుండగా, మరో వైపు చెరువులు, కుంటలు నీటి కోసం ఎదురుచూస్తున్నాయి. ఇప్పటికే టమోటా కర్బూజ, గుమ్మడి వంటి ఉద్యాన పంటలను సాగు చేసిన రైతులు కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి కొరత కారణంగా పంటల ఎదుగుదల మందగించే పరిస్థితి నెలకొంది. గత ఏడాది కూడా తొలి ముంగారు వర్షాలు ఆలస్యంగా రావడంతో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు, ఈసారి కూడా అదే పరిస్థితి పునరావృతమవుతుందేమోనని ఆవేదన చెందుతున్నారు. ముందస్తుగా విత్తనాలు చల్లిన రైతులు మరింత ఆందోళనలో ఉన్నారు. వర్షాలు లేకపోతే మొలకలు దెబ్బతిని పెట్టుబడులు వృథా అయ్యే ప్రమాదం ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం రైతన్నల చూపులన్నీ ఆకాశంపైనే నిలిచిపోయాయి. వరుణుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిపిస్తేనే ఖరీఫ్ సాగు గాడిన పడుతుందని, రైతుల ముఖాల్లో మళ్లీ ఆనందం వెల్లివిరుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# తరిమెద్దాం!..తరిమెద్దాం!.. పోలియోను తరిమెద్దాం!..





**నిండుజీవితానికి రెండు చుక్కలు!..**
**రేఖపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్!..**

**వి.ఆర్.పురం,జూన్27(ప్రజాజ్యోతి ప్రతినిధి)** తరిమెద్దాం, తరిమెద్దాం,నిండుజీవితానికి రెండు చుక్కలు, ఆరోగ్యమే మహాభాగ్యం,రేఖపల్లి పి.హెచ్.సి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, స్పష్టంచేశారు.శనివారం, వరరామచంద్రపురం, మండలం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ నీలుఫర్, ఆధ్వర్యంలోపల్స్ పోలియో ఇమ్మ్యూనైషన్ ప్రోగ్రాం గురించి రేఖపల్లి పి.హెచ్.సి, నుండి "రేఖపల్లి"జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు అవగాహన కోసం నినాదాలు చేశారు.ఈసందర్భంగా డాక్టర్ నీలుఫర్,మాట్లాడుతూ నిండు జీవితానికిరెండు చుక్కలు, తరిమెద్దాం,తరిమెద్దాం పోలియోను తరిమెద్దాం,పోలియో చుక్కలు వేయిద్దాం,ఆరోగ్యమేమహాభాగ్యం అంటూ ఆమె పిలుపునిచ్చారు.అప్పుడే పుట్టిన పిల్లలునుండి 5 సంవత్సరాలు వారికి తప్పకుండ పోలియో చుక్కలు వెయ్యించాలని కోరారు. పోలియోవ్యాధి రాకుండా ఉండాలంటే పోలియోచుక్కలు తప్పనిసరిగా వేయించాలని విజ్ఞప్తి చేశారు.ఈపోలియో చుక్కలువేసే ప్రదేశాలు అంగన్వాడీ సెంటర్స్, సబ్ సెంటర్, స్కూల్స్,బస్సు స్టాండ్ లో సంతలో వేస్తామని వివరించారు. ప్రజలందరూ 0నుండి 5సంవత్సరాలు పిల్లలు కనబడితే తప్పనిసరిగా పోలియో చుక్కలువేయాలని సూచించారు. నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ చేశారు.ఈర్యాలీ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ స్వర్ణలత, పి.హెచ్.ఎన్, భద్రకాళ,ఏ.ఎన్.ఎం,లు హెల్త్ అసిస్టెంట్ లు,సి.హెచ్.వో,లు ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో ఇంటర్ విద్యార్థిని అదృశ్యం: కేసు నమోదు




**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండలం చెందుర్తి ఈబీసీ కాలనీకి చెందిన ఓ ఇంటర్మీడియట్ విద్యార్థిని (17) అదృశ్యమైనట్లు స్థానిక పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. చెందుర్తి ఈబీసీ కాలనీకి చెందిన కిల్లారపు శివ కృష్ణ పెద్ద కుమార్తె ఇటీవల గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఇంట్లోనే ఉంటోంది. ఈ నెల 23వ తేదీ రాత్రి కుటుంబ సభ్యులంతా నిద్రిస్తున్న సమయంలో ఆమె ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్ళిపోయింది. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 2:00 గంటల సమయంలో కుమార్తె మంచంపై కనిపించకపోవడంతో తల్లి కిల్లారపు వీరవేంకట లక్ష్మి ఆందోళనకు గురయ్యారు. చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో శనివారం బాలిక తల్లి గొల్లప్రోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శంఖవరం పూర్వ విఆర్వోపై ప్రత్తిపాడు పిజిఆర్ఎస్ లో పిర్యాదు



**శంఖవరం: జూన్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** శంఖవరం మండలంలోని కొంతంగి గ్రామ విఆర్వోగా (పూర్వ శంఖ వరం విఆర్వో) పని చేస్తున్న తిరుమలనీడి సీతారాం పై నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడులో నిర్వహించిన పిజిఆర్ ఎస్ లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ కు సామాజిక కార్య కర్త మేకల కృష్ణ పిర్యాదు చేసారు. ప్రత్తిపాడు మండల పరిష త్ కార్యాలయంలో ఒక నెల... ఒక గ్రామం... నాలుగు సందర్శనలు.... కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మూడో సందర్శన పిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పాల్గొన్నారు. 2015వ సంవత్సరంలో శంఖవరం విఆర్వోగా పనిచేసిన తిరుమలనీడి సీతారాం తన విధులను దుర్వినియోగపరుస్తూ 1987లో శంఖవరం గ్రామానికి చెందిన బిసి మహిళకు నాటి ప్రభుత్వం ఇచ్చిన ఎస్సైన్మెంట్ పట్టా భూమిని ఆక్రమించుకోవడం, అందులో రెండంతస్తుల భవన నిర్మాణం, గత వైసిపి ప్రభుత్వం అమలు చేసిన ఓటిఎస్ పథకాన్ని తన అక్రమ నిర్మాణానికివినియోగించు కోవడాన్ని నిరూపిస్తూ, తగిన పత్రాలతో సామాజిక కార్యకర్త మేకల కృష్ణ, శంఖవరం గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు పర్వత రామకృష్ణ, బొమ్మిడి సత్యనారాయణ (చిట్టిబాబు), రేలంగి వెంకట సత్యనారాయణ (దొంగబాబు) పిర్యాదు చేసారు. ఈ సందర్భంగా మేకల కృష్ణ జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ శంఖవరం పూర్వ విఆర్వో సీతారాంపై ఇప్పటికే రెండు పర్యాయాలు రిజిస్టర్ పోస్టుల ద్వారా పిర్యాదు చేసామని, నేడు మూడో దఫా పిర్యాదు చేస్తున్నామన్నారు. తన పిర్యాదులపై కోనేరు రంగారావు కమిటి స్పెషల్ డిప్యూటి కలెక్టర్ రెండు పర్యాయాలు శంఖవరం వచ్చి క్షేత్రస్థాయిలో విచారణ కూడా చేసారని, కాని ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. విఆర్వో సీతారాం సామాన్య ప్రజలకు కాకుండా, పెత్తందార్లకు వత్తాసు పలుకుతూ సామాన్యులకు అన్యాయం చేసారని, ప్రస్తుతం కూడా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు.

## మాదక ద్రవ్యాల ఉచ్చులో పడొద్దు

**: జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ యాదవ్**



**గుంతకల్లు జూన్ 27 (ప్రజా జ్యోతి):** యువత మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ యాదవ్ యువతకు సూచించారు. శనివారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎస్ హరిప్రసాద్ యాదవ్ పాల్గొని ప్రసంగిస్తూ యువత పై సరదాగా మొదలయ్యే మాదక ద్రవ్యాల ప్రభావం ప్రాణాంతకంగా మారుతుంది. అందుకే, డ్రగ్స్‌కు 'నో' చెప్పి, జీవితానికి 'ఎస్' అని సగర్వం గా నిలవా లన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉండటానికి, వాటికి దూరంగా ఉండటానికి స్నేహితులు లేదా ఇతరులు బలవంతం చేసినా, డ్రగ్స్ ఆఫర్ చేసిన ధైర్యంగా 'నో' అని దృఢమైన నిర్ణయం చెప్పాలని పేర్కొన్నారు ఆరోగ్యకరమైన అలవాట్లు మానసిక శారీరక ఒత్తిడి, నిరాశలను అధిగమిం చడానికి మత్తుకు బదులు వ్యాయామం, యోగా, ఆటలు లేదా మీకు ఇష్టమైన కళలను (హాబీలను) అలవర్చుకోవా లన్నారు విద్యార్థులు తల్లి దండ్రుల యొక్క నమ్మకాలను వమ్ము చేయ కుండా లక్ష్యంపై దృష్టి సాధించి తమ జీవితాల కు బంగారు బాటలు వేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమం లో క్లినికల్ సైకా లజిస్ట్ వన్నూర్ వలి, అధ్యాపకు సిబ్బంది సురేష్. రాజేంద్ర ప్రసాద్. భారతీదేవి. ధనలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో రూ.1.03,700 సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



ఉన్నం ఎల్ల నాగయ్య

**బేతంచెర్ల, జనవరి 27(ప్రజా జ్యోతి)** బేతంచెర్ల మండలంలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామానికి చెందిన బందరుగాళ్ల ఓబులేసుకు రూ.1,03,700 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కును శనివారం బేతంచెర్ల టీడీపీ కార్యాలయంలో పంపిణీ చేశారు.ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య బాధితుడికి చెక్కును అందజేశారు. అదనంగా కుటుంబ అవసరాల నిమిత్తం రూ.5,000 నగదు సాయం కూడా అందించారు.ఈ సందర్భం గా ఉన్నం ఎల్లనాగయ్య మాట్లాడుతూ, పేద కుటుంబాలు వైద్య ఖర్చులతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లోడ్డ శేఖర్,లొడ్డ రామమద్దయ్య, ఐటీడీపీ మండల అధ్యక్షుడు మరికుంట మాధవ్, బుక్ కీపర్ జమ్మూలయ్య, వల్లంపాడు వెంకటేశ్వర్లు, నాల్లారెడ్డి ,డోన్ రాజు వలసల మేకల రామకృష్ణ కర్రె నాగి మద్దిలేటి, కర్రె నాగి రవి, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 27 (ప్రజాజ్యోతి)** బద్వేల్ పట్టణంలోని 23వ వార్డుకు చెందిన షేక్ అబ్దుల్ అజీజ్ అనారోగ్యానికి గురికావడంతో వారి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.35,184/- (ముప్పై ఐదు వేల నూట ఎనభై నాలుగు రూపాయలు) విలువైన చెక్కును కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శనివారం బాధితుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసాను కల్పిస్తోందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి వాటి ప్రయోజనాలను పొందాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో తాము కూడా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## వంతెనకట్టాల్సినచోట చప్టా కట్టారు!..

**శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షాలకు చప్టాపై నుండి వరదనీరు!..**

**రాకపోకలకు తీవ్రఅంతరాయం!..**





**వి.ఆర్.పురం,జూన్27(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మొదటివర్షానికే అన్నవరం,వాగు చప్టా పై,, నీటమునిగి పైనుండి ప్రవ హించిన వరదనీరు, భారీవర్షాలు కురిస్తే పరిస్థితి ఏంటీ? అన్నవరంవాగు పై" చప్టా"పరిస్థితి ఇది.మూడుసార్లు నిర్మాణం జరిగినా?మార్పులేదని ప్రజలు వాపోతు న్నారు."వంతెన"కట్టాల్సిన ప్రాంతంలో తాత్కాలిక"చప్టాకు లక్షలాదిరూపాయలు, వృధాచేశారని ఆరోపణలు వస్తున్నాయి. భారీవర్షాలుకురిస్తే అన్నవరం వాగుకు వచ్చే వరదతాకిడికి ఉంటుందా? కొట్టుకు పోతుందాని ఏజెన్సీ గ్రామాలప్రజలు అను మానం వ్యక్తంచేస్తున్నారు. అన్నవరం బ్రిడ్జి వద్ద నీటిప్రవాహం ఎక్కువగా ఉన్నందు వల్ల అటువైపు రాకపోకలను శనివారం నిలిపివేశారు.ఏదిఏమైనా అన్నవరం,వాగుపై భారీవం తెన ఏర్పాటుచేయాలని అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఉపయోగపడుతుందని ఏజెన్సీ ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు నోట్స్ బుక్స్, విద్యాసామాగ్రి బహుకరణ.



**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్. కొట్టి రామం. జూన్ 27.** పోడూరు మండలం అప్పి చెరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని 23 మంది విద్యార్థులకు చింతా ఏసేబు లక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు స్థానిక దాత చింతా సంపత్ రావు ఏడాదికి సరిపడే నోట్స్ పుస్తకములు ఇతర విద్యాసామగ్రిని శనివారం విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులకు విధ్యా సామాగ్రిని అందజేసిన దాతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి క్షేమమూర్తి అభినందించారు స్కూల్ కమిటీ చైర్మన్ గుబ్బల జ్యోతి స్థానిక పెద్దలు తంగేళ్ల సత్యనారాయణ సువర్ణ రాజు చింతా జయరాజు పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఎర్రమట్టి అక్రమ రవాణా: రాత్రి వేళ అధికారుల మెరుపు దాడి, రెండు లారీలు సీజ్.



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండల పరిధిలోని చెందుర్తి గ్రామంలో అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తున్న ఎర్రమట్టి గ్రావెల్‌ను రెవెన్యూ, పోలీస్ అధికారులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్నారు. అధికారుల కథనం ప్రకారం.. చెందుర్తిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్రమట్టిని తరలిస్తున్నట్లు గొల్లప్రోలు తహసీల్దార్ బి.వి. భాస్కర్ రావుకు శనివారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో సమాచారం మేరకు దీనిపై తహసీల్దార్ వెంటనే స్పందించి, తన సిబ్బందితో పాటు గొల్లప్రోలు ఎస్సై నౌడ్ రామకృష్ణ. పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. సమాచారం అందిన వెంటనే సదరు ప్రదేశానికి సంయుక్తంగా చేరుకుని తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఎర్రమట్టి గ్రావెల్‌ను తరలిస్తున్న ఇూా 39 ఔా 0123 మరియు ఇూా 39 ఔదీ 5958 నెంబర్లు గల రెండు లారీలను అధికారులు గుర్తించారు.లారీ డ్రైవర్లయిన అప్పికొండ అయ్యప్ప (తండ్రి: వీరబాబు), చింతల వెంకట రాజు (తండ్రి: సత్యమూర్తి)లను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. లారీలను సీజ్ చేసి, డ్రైవర్లతో సహా గొల్లప్రోలు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లప్రోలు ఎస్సై నౌడు రామకృష్ణ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో సైట్ ఇంజనీర్ మృతి




**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి జూన్ 27** చింతకొమ్మదిన్నె మండలం నర్సరామయ్యగారిపల్లె సమీపంలో శనివారం ఉదయం సుమారు 7:15 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో పేయ్యాల శివ అనే యువకుడు మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శివ తన మోటార్‌సైకిల్‌పై రోడ్డు దాటి గ్రామంలోకి వెళ్తుండగా, కడప నుంచి కొప్పర్తి ఇండస్ట్రియల్ ఏరియాలోని ఛానల్ ప్లే కంపెనీ ఉద్యోగులను తీసుకెళ్తున్న రాజ్యలక్ష్మి ట్రావెల్స్ బస్సు డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడంతో బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శివ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.గ్రామస్తులు, కుటుంబ సభ్యులు వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సుమారు గంట తర్వాత తీవ్ర గాయాల కారణంగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతుడు పేయ్యాల శివ ఇంజినీరింగ్ కళాశాలలో సైట్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం ఉదయం సాక్షి సర్కిల్ వద్ద పాలు, టిఫిన్ తీసుకుని తిరిగి గ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన చింతకొమ్మదిన్నె ఎస్ఐ బి. శ్రీనివాసులరెడ్డి ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు చేపట్టారు.

## చిన్నపిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించండి : ఎంపీడీవో ఫజల్ రహిమాన్




**బేతంచెర్ల, జూన్ 28 (ప్రజా జ్యోతి)**బేతంచెర్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు మరియు పట్టణ ప్రాంతాల్లో నేడు (ఆదివారం) పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఫజల్ రహిమాన్ తెలిపారు.మండల వ్యాప్తంగా 0--5 సంవత్సరాల వయస్సు గల మొత్తం 9,140 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 5,020 మంది, పట్టణ ప్రాంతంలో 4,120 మంది చిన్నారులు ఉన్నారని వివరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఫజల్ రహిమాన్ మాట్లాడుతూ, "పోలియో రహిత సమాజ నిర్మాణంలో పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమైనది. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఎవరూ తమ పిల్లలను ఈ అవకాశానికి దూరం చేయవద్దు. ప్రజలందరూ ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై ప్రతి అర్హత కలిగిన చిన్నారికి పోలియో చుక్కలు వేయించేందుకు సహకరించాలని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ ఆలిమ్ ,డాక్టర్ పస్లీమా డాక్టర్ రజాక్ ఏవో ఇద్రూష్ బాషా హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు ఏఎన్ఎమ్స్ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం!..

**పర్యాటకుల భద్రత దృశ్య!..**
**ఈదురు గాలులు భారీవర్షాల నేపథ్యంలో!..**
**సంబంధిత అధికారులు!..**



**వి.ఆర్.పురం,జూన్27(ప్రజాజ్యోతి ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తాత్కాలికంగా పాపికొండలవిహార యాత్రకు,(టూరిజం పర్యాటకులకు)తాత్కాలికంగా బ్రేక్ పడింది.భారీ వర్షాలు,ఈదురు గాలులు,ఉరుములతో కూడిన వర్షాలు, పర్యాటకుల భద్రత దృశ్య పర్యటకాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు నేపథ్యంలో వరరామచంద్రాపురం, పోచవరం పాపికొండల టూరిజాన్ని నిలిపివేశామని మండల అధికారులు తెలిపారు.ఖచ్చితంగా నిలిపివేయాలని ఆదేశాలు జారీచేశారు.

## రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా రవికుమార్ ఎన్నిక



**గుంతకల్లు జూన్ 27 (ప్రజా జ్యోతి):** రోటరీ క్లబ్ ప్రతి ఏటా కొత్త కమిటీ లేదా కార్యవర్గాన్ని ఎన్నుకుంటారు. క్లబ్ సభ్యుల ఓటింగ్ లేదా ఏకగ్రీవ నిర్ణయం ద్వారా కొత్త అధ్యక్ష, కార్యదర్శివర్గం ఎన్నిక జరుగుతుంది. అందులో భాగంగా 2026-27 గుంతకల్లు రోటరీ క్లబ్ అధ్యక్షులుగా కె.రవికుమార్, సెక్రెటరీగా బి. శ్రావణ్ కుమార్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గుంతకల్లులో ఇప్పటికే రోటరీ క్లబ్ ను మంచి గుర్తింపు ఉందని, ఆ గుర్తింపును మా హయాంలో ఆ గుర్తింపును మరింత వికృత పరచి పేద ప్రజలకు వివిధ కేవలను అందిస్తూ రోటరీ క్లబ్ ని మరింత అభివృద్ధి బాటలో నడుపుతా మని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెపి రాము, వెంకటేష్, శ్రీనివాసులు, ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు ఒక్కల ఉమా, సెక్రెటరీ జ్యోతి,పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు జూన్ 27 (ప్రజా జ్యోతి):** పట్టణం నందు కసాపురం రోడ్డు ఏబి ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శనివారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గతంలో నిరుపయోగంగా ఉన్న ఉర్దూ కళాశాలను బాలికల కోసం జ్యోతిరావు పూలే పాఠశాల గా మార్చడం కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనుమతితో బీసీ వెల్ఫేర్ శాఖ మాత్యులు సవితమ్మ కృషితో ఈ ఏడాది నిరుపయోగంగా ఉన్న ఉర్దూ కళాశాల భవనాన్ని జ్యోతి రావు పూలే బాలికల పాఠశాల గా మార్చడం జరుగుతుందని తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడ దాదాపుగా 250 మంది బాలికలకు విద్యను అందించేందుకు ఈ ఎడాది నుంచే ప్రారంభిస్తామని ఇక్కడ 5 నుండి టెన్త్ వరకు విద్యను బోధిస్తారని ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి మరియు విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి అలాగే బీసీ వెల్ఫేర్ మంత్రివర్యులు సవితమ్మ కి హృదయపూర్వక ధన్యవా దాలు తెలియజేస్తున్నాను అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

### గొల్లప్రోలు టోల్ ప్లాజా వద్ద వినూత్న రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

### నిబంధనలు ఉల్లంఘిస్తే ఈ-చలానాలు తప్పవు: సీఐ . శ్రీనివాస్





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**గొల్లప్రోలు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ. శ్రీనివాస్ సూచించారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం పిఠాపురం సర్కిల్ పరిధిలోని ఎన్‌హెచ్-216 గొల్లప్రోలు టోల్ ప్లాజా వద్ద సీఐ శ్రీనివాస్ "హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి" అనే నినాదంతో ప్రత్యేక రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం సందర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను పోలీసులు నిలిపివేశారు. అయితే వారికి సాధారణంగా విధించే రూ.1,000/- జరిమానా వేయడానికి బదులుగా, పోలీసులే స్వయంగా వారి చేత కొత్త హెల్మెట్లు కొనుగోలు చేయించారు. అనంతరం వాటిని వాహనదారులకు ధరింపజేసి, ఇకపై హెల్మెట్ లేకుండా ప్రయాణించబోమని ప్రతిజ్ఞ చేయించారు. హెల్మెట్ అనేది కేవలం పోలీసుల కోసం కాదని, మన ప్రాణాల రక్షణ కోస మేనని ఈ సందర్భంగా పోలీసులు అవగాహన కల్పించారు.

**వాహనదారులకు కీలక సూచనలు:**

ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు పలు కీలక సూచనలు చేశారు:ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేయకూడదు అని డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్‌లో మాట్లాడటం ప్రాణాంతకం అన్ని మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదు రోడ్లపై బైక్ స్టంట్స్ చేస్తూ ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయకూడదు.అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్లే అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ వాహనదారులకు సూచించారు.

**సిగ్నల్ దాటితే ఆటోమేటిక్ ఈ-చలానా**

ట్రాఫిక్ సిగ్నల్ రెడ్ పడినప్పుడు వాహనదారులు తప్పనిసరిగా స్టాప్ లైన్ వెనుకనే వాహనాలను నిలపాలని పోలీసులు స్పష్టం చేశారు. కాకినాడ నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద నిబంధనలు ఉల్లంఘిస్తే, ఆటోమేటిక్ ఫైన్ జనరేషన్ సిస్టమ్ ద్వారా నేరుగా ఈ-చలానాలు జారీ అవుతాయని హెచ్చరించారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్సై నౌడ్ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం వల్ల గిరిజనులకు ఎలాంటి ప్రయోజనం లేదు.

**జడ్పీ సర్వసభ్య సమావేశంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగంధ్వజం.**



**అనంతగిరి మండలం. జూన్ 27. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.**అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం.శనివారం నాడు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో అరకు నియోజకవర్గ వైయస్సార్ పార్టీఎమ్మెల్యే రేగం మత్స్యలింగంపాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం సమావేశంలో మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్టనుగిరిజన ప్రాంతంలో నిర్మాణం చేపట్టడం వల్ల మైదాన ప్రాంత వాసులకు వెలుగులు నింపడానికి తప్పితే,గిరిజనులకు ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు.అనంతగిరి మండల పరిధిలో షెడ్యూల్ ప్రాంతంలో ఉండాల్సిన గుమ్మకోట,భీం పోల్.ఎన్. ఆర్ పురం,రొంపల్లి, గుమ్మ కోట.5 గ్రామ పంచాయతీలు ట్రైబల్ ప్రాంతంలో ఉండాలి కానీ,ఎవరి స్వార్థం కోసమో నాన్ షెడ్యూల్ ప్రాంతంగా డిక్లరేషన్ చేయించి మొత్తం గిరిజన భూములు.ప్రభుత్వ భూములుగిరిజనేతరులు చేత కబ్జాలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు.భీంపోలు గ్రామ పంచాయితీపరిధిసరియపల్లి గ్రామంలో మామిడి రాధమ్మ కు సంబంధించి సర్వే నంబర్ 69/5. భూమిని గిరిజనేతరుడైన బరీజన నగేష్ అతని అనుచరుడు వీరమల్లుఈశ్వరరావుతో అరటి తోటని బుల్డోజర్తో తొక్కించి దౌర్జన్యంగా ఆక్రమించారు అని అన్నారు.మరియు సర్వే నంబర్ 65/7 గోస్తానీ నది పరివాహక ప్రాంతమైన డి-పారం భూములు మరియు ప్రభుత్వంసీజ్ చేసినటువంటి భూములనుఏటిరోసిటీ డెవలపర్స్ యజమాని బరిజన నగేష్ కబ్జా చేసి ఆక్రమించారని తెలిపారు. రాబోయే రోజుల్లో గిరిజనులు ఆయా ప్రాంతాల్లో నివసించడానికి కూడా భూమి దొరకని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. కాబట్టి 5.నాన్ ట్రైబల్ గ్రామపంచాయతీలనుట్రైబల్ ప్రాంతంలో కలిపేలా చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోఅనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.పాడేరు ఐ.టి.డి.ఎ పి.ఓపూజ జ.డ్పీ సీ.ఈ.వో పి.నారాయణ మూర్తి. ఎమ్మెల్యేలు, జడ్పిటిసిలు,ఎంపీ. పీలు, ప్రజా ప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు అని ఎమ్మెల్యే రేగ మత్స్య లింగం ప్రజా జ్యోతి దినపత్రికకు శనివారం నాడు తెలిపారు.

## గుంతకల్లులో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు జూన్ 27 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని శ్రీ చక్ర అపార్ట్మెంట్స్ లో ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం క్యాంపు కార్యాలయం నందు శనివారం ఎమ్మెల్యే గుమ్మలూరు జయరాం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిం చి ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు లో ఉండేందుకు వారి సమస్య లను నేరుగా తెలుసుకునేం దుకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించి వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల తో మాట్లాడి నేరుగా పరిష్క రించడం లేదా దీర్ఘకాలిక సమస్యలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు. అలాగే మనమందరము కలిసికట్టుగా ఉండి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులను గెలిపించుకుని గుంతకల్లు నియోజకవర్గం నుండి నారా చంద్రబాబు నాయుడు కి బహుమతిగా ఇవ్వాలని అందుకోసం ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో కూటమి నాయకులందరూ కలిసి కట్టుగా పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.



**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహించడం, ప్రజలకు సురక్షితమైన, కలుషితం కాని తాగునీటిని నిరంతరం అందించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ సూచించారు. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లా సంయుక్త జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పి. జగదాంబ శనివారం కొమ్ముచిక్కాలలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పితానిని మర్యాదపూర్వకంగా కలవటానికి రాగా ఎమ్మెల్యే పితాని పై విధముగా సూచించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని సీఈవో శ్రీమతి పి. జగదాంబ ఆదేశించారు.అనంతరం వేడంగి గ్రామంలోని స్వచ్ఛ రథాన్ని సీఈవో పి. జగదాంబ పరిశీలించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ రథం గ్రామానికి వచ్చే తేదీని రెండు రోజుల ముందుగానే విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతి ఇంటి నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను స్వచ్ఛ రథానికే అందజేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ రహిత గ్రామాల సాధన, ఇంటి వద్దనే తడి-పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం, వర్షాకాలంలో వ్యాధుల నివారణకు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని సీఈవో జగదాంబ ఆదేశించారు. ఎంపీడీఓ బి మంగాకుమారి, పంచాయతీ కార్యదర్శి శ్యామల తదితరులు సి ఈ వో వెంట ఉన్నారు.

## గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల జాబితా సవరణ: కమిషనర్ విజ్ఞప్తి



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న ప్రజలకు ఒక ముఖ్యమైన సమాచారం. పట్టణంలో ప్రస్తుతం ఇంటింటా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో పట్టణ ఓటర్లందరూ తమ పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను సిద్ధంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లు ప్రతి ఇంటిని సందర్శిస్తారనీ అధికారులు మీ ఇంటికి వచ్చినప్పుడు, వారికి మీ పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను అందజేసి పూర్తి వివరాలతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పట్టణ ప్రజలందరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కిడ్నీ బాధితురాలికి అండగా నిలిచిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు జూన్ 27 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని తిలక్ నగర్ కి చెందిన తిరుమల యాదవ్ భార్య పుష్పలత యాదవ్ కి రెండు కిడ్నీలు దెబ్బతిని కిడ్నీ మార్పిడికి దాదాపుగా 9 లక్షల రూపా యలు అవసరమవుతాయని హైదరాబాద్ యశోద హాస్పిట ల్ డాక్టర్లు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నిలి కలిసి తమ సమస్యను వివరించారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి నుండి 3,70,000 రూపాయల ఎల్ వో సి లెటర్ ను ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి మరియు స్థానిక నాయకులకు హృదయపూర్వక ధన్యవా దాలు తెలియజేశారు. ఆపద లో తమ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మేలు ఈ జన్మలో మరిచిపోలేమని ఈ సందర్భంగా తిరుమల యాదవ్ తెలియజేశారు.

## బేతంచెర్లలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం

**విజయవంతం చేయండి: కమిషనర్ హరి ప్రసాద్**



**బేతంచెర్ల: జూన్ 27,(ప్రజా జ్యోతి)** బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ మరియు వైద్య ఆరోగ్యశాఖ తెలియజేయడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగర పంచాయతీ పరిధిలో 0--5 సంవత్సరాల వయస్సు గల 4,120 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి అర్హత కలిగిన చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని కమిషనర్ హరిప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ప్రజల్లో అవగాహన కల్పించి, ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలని నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ మరియు వైద్య, ఆరోగ్యశాఖ తెలియజేయడమైనది.

## కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను రెవెన్యూ శాఖ స్వాధీన పరుచుకోవాలి. ఎమ్మెల్యే రేగ మత్స్యలింగం డిమాండ్. రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం పై కలెక్టర్కు ఫిర్యాదు.



**అనంతగిరి మండలం.జూన్ 27. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** బీం పోలు. గుమ్మకోట. గరుగుబిల్లి రొంపల్లి ఎన్. ఆర్ పురం . గ్రామ పంచాయతీల పరిధి గిరిజన గ్రామాలలో గల ప్రభుత్వ భూములను గిరిజనేతర భూముల వ్యాపారులు ఇష్టారాజ్యంగా కబ్జా చేసి క్రయ. విక్రయాలు జరుపుతున్న అనంతగిరి మండల రెవెన్యూ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడం విచారకరం. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం భీం పోలు పంచాయితీ సిరియా పల్లి. సర్వే నంబర్ 65/7. లో ఉన్న డి. ఫారం . మరియు ప్రభుత్వ భూముల ను ఎటిరో సిటీ డెవలపర్స్ యజమాని భరిజన నగేష్ కబ్జా చేసి ఉన్నారని అరకు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే రేగ మత్స్య లింగం శనివారం నాడు జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో ప్రస్తావిస్తూ తక్షణం ఆక్రమించిన భూములను స్వాధీనపరుచుకోవాలని డిమాండ్ చేశారు. సదరు యజమానిపై కేసు నమోదు చేయాలని ఉన్నతాధికారుల కుకోరినప్పటికీ చర్యలు లేవని వై.ఎస్.ఆర్ సీ.పీ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.

## తిమ్మాపూర్ సర్కిల్ కార్యాలయంలో వార్షిక తనిఖీలు చేసిన పోలీసు కమిషనర్ గౌష్ ఆలం.

**కరీంనగర్ :** కరీంనగర్-తిమ్మాపూర్ పోలీస్ శాఖలో పరిపాలనా దక్షత, పారదర్శకతను పెంపొందించే భాగంలో భాగంగా శనివారంనాడు తిమ్మాపూర్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో వార్షిక తనిఖీలను సీపీ గౌష్ ఆలం నిర్వహించారు. ఈ సమగ్ర సమీక్షలో కార్యాలయ రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, మరియు ప్రజల ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియల సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు.తనిఖీల్లో భాగంగా కార్యాలయ ప్రాంగణంలోని అంతర్గత, బాహ్య పరిసరాల పరిశుభ్రతను సీపీ నిశితంగా పరిశీలించారు.కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిధిలోని స్టేషన్ రికార్డులు, పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు మరియు వాటి దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించారు. తిమ్మాపూర్ సర్కిల్ పరిధిలోకి వచ్చే మూడు పోలీస్ స్టేషన్లయిన తిమ్మాపూర్, ఎల్.ఎమ్.డి కాలనీ మరియు చిగురుమామిడిల పనితీరుపై సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించిన సీపీ శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, మరియు స్థానిక సమస్యల పరిష్కారంపై చర్చించారు..ప్రస్తుతం సర్కిల్ పరిధిలోని అన్ని రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉందని, కేసుల దర్యాప్తు పురోగతి సంతృప్తికరంగా ఉందని సీపీ పేర్కొన్నారు. సుమారు నెల రోజుల క్రితమే బాధ్యతలు స్వీకరించిన కొత్త సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్, అప్పుడే సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటుండటాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్,ఎస్సైలు అన్వర్, గన్నేరువరం ఎస్సై నరేందర్ రెడ్డి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్టల్ నుంచి వెళ్లేందుకు ప్రయత్నించిన ఇద్దరు విద్యార్థులు.. పోలీసుల చొరవతో తల్లిదండ్రులకు అప్పగింత



**బేతంచర్ల:జూన్ 27(ప్రజా జ్యోతి)** బేతంచర్ల మండలం గోరుమనుకొండ సమీపంలోని ఎం.జే.పీ. పాఠశాల హాస్టల్‌లో ఉంటున్న ఇద్దరు 5వ తరగతి విద్యార్థులు శనివారం ఉదయం హాస్టల్ నుంచి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించిన ఘటన చోటుచేసుకుంది. తల్లిదండ్రులపై బెంగతో హాస్టల్ గోడ దూకి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. విషయం తెలిసిన వెంటనే బేతంచర్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులను సురక్షితంగా అదుపులోకి తీసుకున్నారు.విద్యార్థులు వంకదారి వరుణ్ (10), కల్వటాల గ్రామం, కొలిమిగుండ్ల మండలం, అలాగే శ్రీరాముల సందీప్ కుమార్ (10), ఆకుమల్ల గ్రామం, సంజామల మండలం వారిగా గుర్తించారు. వీరు వారం రోజుల క్రితమే ఎం.జే.పీ. పాఠశాలలో 5వ తరగతిలో చేరినట్లు తెలిసింది.పోలీసులు విద్యార్థులను స్టేషన్‌కు తరలించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం సిఐడి వెంకటేశ్వరరావు, ఎం.జే.పీ. పాఠశాల ప్రిన్సిపాల్ మరియు తల్లిదండ్రులకు విద్యార్థులను అప్పగించారు.హాస్టల్‌లో విద్యార్థులపై మరింత పర్యవేక్షణ, భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచించారు.

## బద్వేల్‌లో హోటళ్లపై మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 27 (ప్రజాజ్యోతి)** బద్వేల్ పురపాలక సంఘం పరిధిలోని హోటళ్ల లో పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార నాణ్యతను కాపాడటమే లక్ష్యంగా మున్సిపల్ కమిషనర్ ఎం. కృష్ణ శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని ప్రముఖ 'బృందావనం హోటల్' ను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హోటల్ వంటశాల (కిచెన్) లోకి వెళ్లి వంట చేసే విధానాన్ని, పరిశుభ్రత ప్రమాణాలను కమిషనర్ తనిఖీ చేశారు. ఆహార తయారీకి ఉపయోగిస్తున్న ముడి పదార్థాల నాణ్యతను, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను పరిశీలించారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడితే సహించేది లేదని, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని హోటల్ యాజమాన్యాన్ని ఆదేశించారు. హోటల్ యజమానులకు కమిషనర్ పలు సూచనలు చేశారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి హోటల్‌లో తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు, పరిశుభ్రత పాటించాలని హోటళ్లలో సింగిల్-యూజ్ (ఒక్కసారి మాత్రమే వాడే) ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించారని నిబంధనలు ఉల్లంఘించి ప్లాస్టిక్ వాడినా, కలుషిత ఆహారం విక్రయించినా ప్రభుత్వ నిబంధనల మేరకు భారీ జరిమానాలు విధిస్తామని పదే పదే తప్పులు పునరావృతమైతే హోటళ్ల లైసెన్సులు రద్దు చేసి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ అధికారులకు హోటల్ వ్యాపారస్థులు పూర్తి స్థాయిలో సహకరించాలని కమిషనర్ ఎం. కృష్ణ కోరారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వేరుశనగ సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం - డాక్టర్ కే రవీంద్ర చౌదరి



**ఎమ్మిగనూరు జూన్ 27(ప్రజా జ్యోతి ):** కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం చుంచుఎర్రగుడి గ్రామంలో ఎంపిక చేసిన రైతులకు వేరుశనగ సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ ఖరీఫ్ సాగుకు అనువైన ౧జ+టా-1694 వేరుశనగ రకం 105 రోజుల పంట కాలం కలిగి ఎకరాకు సుమారు 12 క్వింటాళ్ల దిగుబడినిస్తుందని, కాండం కుళ్లు, ఆకుమచ్చ మరియు బడ్ నెక్రోసిస్ వైరస్ వంటి ప్రధాన తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉందని వివరించారు. ఎకరాకు 20 కిలోల విత్తనాన్ని ఉపయోగించాలని, కిలో విత్తనానికి కార్బెండాజిమ్ ం మాంకోజెబ్ 3 గ్రాములు లేదా ట్రైకోడెర్మా విరిడీ 10 గ్రాములు, అలాగే ఇమిడాక్లోప్రిడ్ 2 మి.లీ.తో విత్తన శుద్ధి చేసి విత్తడం వల్ల ప్రారంభ దశలో వ్యాధులు మరియు రసం పీల్చే పురుగుల నుండి పంటను రక్షించుకోవచ్చని సూచించారు. అలాగే ఎకరాకు 12 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్‌ను విత్తే సమయంలో వేయాలని, పూత దశలో ఎకరాకు 150 కిలోల జిప్సంను వేయడం ద్వారా కాయల నింపు, గింజల నాణ్యత మరియు నూనె శాతం పెరుగుతాయని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి ఈ జాతీయ నూనెగింజల అభివృద్ధి పథకం (చీవీజూ-ూూ)లో సాంకేతిక సహాయ సంస్థ (టెక్నికల్ సపోర్టింగ్ ఏజెన్సీ )గా సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేంద్ర, సేవాలయ రైతు ఉత్పాదకుల సంఘం చైర్మన్ కృష్ణ నాయక్, సీఈఓ రమణాచారి, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నిర్మాణ సారథుల కమిటీలో కొట్టే శ్రీహరి నియామకం




**నందలూరు జూన్ 27 ప్రజా జ్యోతి** జనసేన పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీలో కొట్టే శ్రీహరిని సభ్యుడిగా నియమించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంపిన సందేశాన్ని శ్రీహరి వెల్లడించారు.పార్టీ ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ఇల్లేమో దూరం చేతిలో దీపం లేకపోయినా గుండెల నిండా ధైర్యంతో ప్రారంభమైన జనసేన ప్రయాణం నేడు లక్షలాది మంది జనసైనికుల విశ్వాసం, అంకితభావంతో ఆశయాల అఖండ జ్యోతిగా వెలుగొందుతోందని పేర్కొన్నారు. ఆ వెలుగును భావితరాలకు దారి చూపే ధ్రువతారగా నిలపడం ప్రతి జనసైనికుడి బాధ్యత అని అన్నారు. సమాచార సేకరణ కమిటీలో బాధ్యతలు చేపట్టిన కొట్టే శ్రీహరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, పార్టీ తనపై ఉంచిన విశ్వాసానికి న్యాయం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కొట్టే శ్రీహరి స్పందిస్తూ, తనకు అప్పగించిన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తానని, పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన పార్టీ నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## అగ్నివీర్‌గా రైతు బిడ్డ చంద్రశేఖర్

**దేశసేవకు అడుగులు వేసిన ముద్దటమాగి యువకుడు...!**



**హోళగుంద, జూన్ 27,(ప్రజా జ్యోతి న్యూస్)** :- దృఢసంకల్పం, కఠోర శ్రమ ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని నిరూపించాడు ఆ సామాన్య యువకుడు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనకడుగు వేయకుండా, భారత సైన్యంలో చేరాలనే తన కలని సాకారం చేసుకున్నాడు. హోళగుంద మండల పరిధిలోని ముద్దటమాగి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ 'అగ్నివీర్ ఆర్మీ' ఉద్యోగానికి ఎంపికై, తన కుటుంబానికి, గ్రామానికి ఎనలేని కీర్తి తెచ్చాడు. మే 31న విడుదలైన ఫలితాల్లో అతను విజయం సాధించడంతో స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

**వ్యవసాయ కుటుంబం నుండి దేశసేవ వైపు..**

ముద్దటమాగి గ్రామానికి చెందిన కురువ బీరప్ప, నాగమ్మ దంపతుల కుమారుడు చంద్రశేఖర్. తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.చంద్రశేఖర్ చదువుపై ఎప్పుడూ శ్రద్ధ తగ్గించలేదు.చదువుతో పాటే దేశానికి సేవ చేయాలనే బలమైన కోరికతో అగ్నివీర్ రిక్రూట్‌మెంట్‌కు సిద్ధమయ్యాడు.

**పట్టుదలతో సాధించిన విజయం**

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వేదికగా జరిగిన అగ్నివీర్ ఆర్మీ శారీరక, వైద్య పరీక్షలలో చంద్రశేఖర్ అద్భుత ప్రతిభ కనబరిచాడు. ఎంతో మంది అభ్యర్థులు పోటీ పడిన ఈ కఠినమైన ఈవెంట్స్‌లో పట్టుదలతో రాణించి, తుది ఎంపికకు అర్హత సాధించాడు. మే 31న విడుదలైన తుది ఫలితాల్లో చంద్రశేఖర్ పేరు విజేతల జాబితాలో నిలవడంతో అతని తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

**గ్రామంలో పండగ వాతావరణం:**

ఒక సామాన్య రైతు బిడ్డ,సరిహద్దుల్లో దేశం కోసం పనిచేసే గొప్ప అవకాశాన్ని దక్కించుకోవడం పట్ల ముద్దటమాగి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చంద్రశేఖర్ తల్లిదండ్రులు బీరప్ప, నాగమ్మలను, అలాగే విజేత చంద్రశేఖర్‌ను పలువురు ప్రముఖులు, స్నేహితులు స్వయంగా కలిసి అభినందనలతో ముంచెత్తుతున్నారు."యువత మనసు పెడితే సాధించలేనిది ఏదీ లేదు" అని చంద్రశేఖర్ మరోసారి నిరూపించి, ప్రాంతీయ యువతకు ఎందరికో ఆదర్శంగా నిలిచాడని స్థానికులు కొనియాడుతున్నారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

**బి ఎల్ ఓ లను ఆదేశించిన తహశీల్దార్ లక్ష్మీరాజు**

**ఎస్ ఐ ఆర్ ప్రక్రియ క్షేత్రస్థాయి పరిశీలన**




**హోళగుంద, జూన్ 27, ప్రజా జ్యోతి న్యూస్ -** భారత ఎన్నికల సంఘం మరియు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హోళగుంద తహశీల్దార్ లక్ష్మీరాజు బూత్ లెవెల్ అధికారులను (బీఎల్ఓలను) ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని బి.జి.హళ్లి గ్రామంతో పాటు మండల పరిధిలోని పోలింగ్ బూత్ ల పరిధిలో జరుగుతున్న ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ అత్యంత కీలకమైనదని, అధికారులు ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. నిర్ణీత గడువు ముగిసేలోపు వంద శాతం ప్రక్రియను పూర్తి చేసి నివేదికలు అందజేయాలని, విధుల్లో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని బీఎల్ఓలను ఆదేశించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మహేష్ గౌడ్,రెవెన్యూ సిబ్బంది,బూత్ లెవెల్ అధికారులు, క్లస్టర్ ఇంచార్జ్, బి ఎల్ ఏ లు పాల్గొన్నారు.

## సామాన్య కార్యకర్తలే జనసేన పార్టీకి ఊపిరి

-జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్-



**బుట్టాయగూడెం జూన్27(ప్రజాజ్యోతి):-** సామాన్య కార్యకర్తల వల్లే జనసేన పార్టీ ఉందని, వాళ్లే పార్టీకి నిజమైన ఊపిరి అని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్ అన్నారు.మంగళగిరిలో శనివారం జరిగిన జనసేన నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ కార్యాచరణ సమావేశంలో పాల్గొన్న అనంతరం బుట్టాయ గూడెంలో శనివారం ఏర్పాటు చేసిన ఇష్టాగోష్టిలో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం కమిటీ సీనియర్ సభ్యులు సాయి చంద్రమోహన్ మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను నమ్మి పార్టీకోసం నిరంతరం శ్రమ పడే నిజమైన సామాన్య జనసైనికుడే రేపటి జనసేన నాయకుడని అన్నారు.సామాన్య కార్యకర్తల వల్లే జనసేన పార్టీ ఉందని, వాళ్లే పార్టీకి నిజమైన ఊపిరి అన్నారు.తమ నాయకుడు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను నమ్మి, గత పుష్కరకాలంగా పార్టీ కోసం శ్రమ పడుతున్న సామాన్య కార్యకర్తలకు పార్టీలో తగిన ప్రాతినిధ్యం కల్పించి, వారి సేవలను పార్టీకి మరింత ఉపయోగించుకునే దిశగా కృషి జరుగుతుందన్నారు. కమిటీ సభ్యుడు గుండుమోగుల సత్యనారాయణ మాట్లాడుతూ తమ నాయకుడు పవన్ కళ్యాణ్ పార్టీ కోసం తాము చేసిన శ్రమను గుర్తించి, గురుతరమైన బాధ్యతను అప్పగించారని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ కోసం పని చేస్తామని అన్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన సూచనల మేరకు క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్త సమాచారాన్ని సేకరించి పార్టీ కార్యాలయానికి తెలియజేయడమే తమ బాధ్యత అన్నారు. క్షేత్రస్థాయిలో తాము పార్టీకి చేసిన సేవలను గుర్తించి తమకు అప్పగించిన బాధ్యతను నిష్పక్షపాతంగా నిర్వహించి, పార్టీ ఉన్నతికి పాటు పడతామని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు అడపా నాగరాజు, అడపా వెంకట శ్రీను, పాదం నాగకృష్ణ, పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యంలో మరో మైలురాయి దిశగా.

జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ స్వర్ణలత.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** స్థానిక మండలం గోపాలపురం గ్రామంలో ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పొలాలను సందర్శించారు అందులో ప్రధానంగా రైతులు అవలంబిస్తున్న మోడల్స్ ను సందర్శిస్తూ మాస్టర్ ట్రైనర్ దుర్గాప్రసాద్ ఏటీఎం మోడల్ సందర్శించారు ఈ మోడల్ జిల్లాలో అత్యంత అద్భుతంగా ఉందని ఆ ఫీల్డ్ లోకి సిబ్బందికి రైతులకు తీసుకొని వెళ్లి శిక్షణ ఇప్పించారు అనంతరం ఏ గ్రేడ్ మోడల్ డిఆర్పియం మోడల్ సందర్శించారు గ్రామంలో ఉండే రైతులతో మాట్లాడుతూ బీజామృతం 42 లీ రైతులకు బాటిల్స్ లో వేసి పంపిణీ చేస్తూ బీజామృతం యొక్క ఉపయోగాలను రైతులకు వివరించారు అనంతరం అదే గ్రామంలో ర్యాలీ చేస్తూ ప్రకృతి వ్యవసాయం యొక్క నినాదాలు ర్యాలీ చేస్తూ రైతులకు ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతను వివరించారు అదే గ్రామంలో నవధాన్యాల పొలాలను సందర్శిస్తూ ఈ గ్రామం ప్రకృతి వ్యవసాయంలో జిల్లాలో ఆదర్శవంతంగా ముందుకు వెళుతుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి అభినందించారు అనంతరం అదే గ్రామంలో బిఆర్సి ని సందర్శించారు ఈ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సువర్ణ రాజు ఉపేంద్ర ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు హాజరు కావడం జరిగింది.

## శ్రీకాకుళం జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్.

సిరిపురం తెజేశ్వరరావు ఆధ్వర్యంలో.





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** సర్ జిల్లా స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సర్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ నాగోతు రమేష్ నాయుడు, ఎస్ఐఆర్ జోనల్ ఇన్చార్జి మరియు రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్ ఎచ్చెర్ల బీజేపీ ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పాల్గున్నారు. ముందుగా జిల్లా సర్ కమిటీ,నియోజకవర్గ బి ఎ ల్ ఎ 1, నియోజకవర్గ టోలిలతో సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గాల వారి రివ్యూ తీసుకున్నారు.. అనంతరం శ్రీకాకుళం నియోజకవర్గ 5 మండలాల బి ఎ ల్ ఎ 2 లతో సమావేశం లో పాల్గొన్నారు.ముఖ్య అతిధులు మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ జిల్లా స్థాయి సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ఓటరు జాబితా పరిశుద్ధత, ఖచ్చితత్వం మరియు ప్రజాస్వామ్య బలోపేతానికి సర్ కార్యక్రమం అత్యంత కీలకమని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయిలో మరింత చురుకుగా పనిచేస్తూ బి ఎ ల్ ఎ -2ల నియామకాన్ని వేగవంతం చేయాలని, ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.అలాగే అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, తప్పులు, డూప్లికేట్ నమోదులు మరియు అనర్హ నమోదులను గుర్తించి సరిదిద్దే ప్రక్రియలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా నుంచి బూత్ స్థాయి వరకు బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం గారు, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జి సెవ్వనా ఉమామహేశ్వరీ పూర్వ జిల్లా అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వర రావు , పూర్వ నేషనల్ కౌన్సిల్ మెంబెర్ చల్లా వెంకటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి చింతు పాపారావు , రాష్ట్ర ఓబీసీ మోర్చా ఐటీ కన్వీనర్ వెంకటరమణ గారు,నియోజకవర్గ బి ఎ ల్ ఎ -1 సభ్యులు నడుకుదిటి తేజ , పోకతోట సింహాచలం సిరిపురం త్రివేణి ,నియోజకవర్గ 1o3 కమిటీ సభ్యులు, 5 మండలాల మండల అధ్యక్షులు, 5 మండలాల బి ఎ ల్ ఎ 2 లు పాల్గున్నారు.

# ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్‌పై రైతులకు అవగాహన

### ఆధునిక సాగు పద్ధతులతో అధిక దిగుబడులే లక్ష్యం: ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి





**డోన్: జూన్ 27,(ప్రజా జ్యోతి)**డోన్ మండలంలోని యు.కొత్త పల్లి గ్రామంలో రైతన్న మీకోసంకార్యక్రమం భాగంగా ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పిడిఎంఎస్) అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతు సంక్షేమం మరియు వ్యవసాయాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. వర్షా కాలం ప్రారంభానికి ముందే పీడీఎంఎస్ పద్ధతిలో విత్తనాలు వేయడం ద్వారా తొలి వర్షాలతోనే పంటలు వేగంగా మొలకెత్తి సాగు ఆలస్యం తగ్గుతుందని, అదే సమయంలో దిగుబడులు పెరిగే అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు.రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, శాస్త్రీయ సలహాలను పాటిస్తూ ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక మార్గదర్శకాలు మరియు రైతు సంక్షేమ పథకాల ద్వారా రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు.డోన్ నియోజకవర్గంలోని ప్రతి రైతు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు అన్ని విధాలా సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి రాష్ట్ర డైరెక్టర్ వరుసల రామకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు రై

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



**ఎమ్మిగనూరు జూన్ 27(ప్రజాజ్యోతి ):** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో జూలై 1 నుండి 4 వరకు కర్నూల్ నగరంలో జరగనున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ పట్టణ ముఖ్య నాయకుల సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి షహీద్ బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను చంపివేయడానికి నిదర్శనంగా త్రిబుల్ పి విధానాన్ని తీసుకొని వచ్చి ప్రభుత్వ విద్యను కార్పొరేట్లకు స్వచ్ఛందంగా అమ్మి వేస్తున్నదని అన్నారు, అదేవిధంగా కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు మరియు విజినరీ చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడ అమలు కాక విద్యార్థులు యువజనలను మోసం చేసి అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాల అవుతున్న ఇప్పటికింకా అధికారంలోకి వంద రోజుల్లో 77 జీవోను రద్దు చేస్తానని ఇప్పటికీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు అందించకుండా పత్రికా ప్రకటనలతో మభ్యపెడుతూ 1200 కోట్లు విడుదల చేశామని చెబుతూ ఇప్పటికింకా పూర్తిస్థాయిలో విడుదల చేయకుండా మోసం చేస్తున్న నయవంచన ప్రభుత్వం ఉందని అన్నారు పేద విద్యార్థులు డిగ్రీలు ఇంజనీర్లు డాక్టర్లు కావడం ఈ ప్రభుత్వానికి ఇష్టం లేదని అందుకోసమే ప్రభుత్వ మెడికల్ కళాశాలను రక్షించాల్సిన కూటమి ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కార్ శాతం పూర్తయిన కళాశాలను కూడా కార్పొరేట్లకు అమ్మేయడానికి సిద్ధంగా ఉన్నదని విద్యాశాఖ మంత్రి వైద్యశాఖ మంత్రి, దోబూచులాటాడుతూ పేద విద్యార్థుల మెడికల్ విద్యను అమ్మి వేస్తూ మరో పక్కన ప్రభుత్వ విద్యను పరిరక్షించే బాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకుంటున్నా మంటూ పత్రికా ప్రకటనలకు పరిమితమైతున్న కూటమి ప్రభుత్వంపై జూన్ ఒకటో తారీకు నుండి అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోరాటం సాగిస్తుందని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్స్ పోస్టులు భర్తీ చేయకుండా హై స్కూల్ టీచర్లను ఇంటర్మీడియట్ విద్య బోధించమని చెప్పడం ద్వారానే ఈ సంవత్సరం ఇంటర్ ఫలితాలు పూర్తిస్థాయిలో విఫలం అయ్యాయని అన్నారు. స్కూల్ విద్యను బోధించే ఉపాధ్యాయుల చేత ఇంటర్మీడియట్ విద్యను బోధించమంటే ఆ ఉపాధ్యాయులు ఎలా బోధించగలరు ప్రభుత్వ వైఫల్యం వలనే ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యను రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కై జులై 1 నుండి 4 వరకు జరగనున్న విద్యా వైజ్ఞానిక రాజకీయ సైతాంతిక శిక్షణా తరగతుల్లో రాష్ట్ర నలుమూలల నుండి హాజరవుతున్న విద్యార్థులను చైతన్యపరచి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆంధ్ర రాష్ట్రంలో విద్యార్థి ఉద్యమాన్ని రూపొందించాల్సిన అవసరం ఉన్నదని ఈ శిక్షణా తరగతులకు యూనివర్సిటీల నుండి మేధావులు హాజరు కానున్నారని విద్యార్థులు అందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహబూబ్ బాషా, శివ, ఇర్ఫాన్, ప్రతాప్, సురేష్, రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వరం.. సబ్సిడీ వరి విత్తనాలు ఉచితం!

### శ్రీ జగదాంబ త్రిశక్తి పీఠాధిపతి తాళ్లూరి బెనారస్ బాబు ఉదారత

### 100 మంది రైతులకు విత్తన బ్యాగుల పంపిణీ

### పాల్గొన్న వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు రాజేష్, టీడీపీ నేత ముమ్వా శ్రీనివాస్

**ఎటపాక, జూన్ 27 (ప్రజాజ్యోతి):**వ్యవసాయాన్ని నమ్ముకున్న అన్నదాతలకు అండగా నిలవడమే పరమార్థంగా భావించి, శ్రీ జగదాంబ త్రిశక్తి పీఠాధిపతి బ్రహ్మశ్రీ తాళ్లూరి బెనారస్ బాబు చేసిన ఆర్థిక సాయం శ్లాఘనీయమని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తున్న వరి విత్తనాలను, ఎటపాక మండల పరిధిలోని చోడవరం గ్రామపంచాయతీలో పీఠాధిపతి బెనారస్ బాబు సహకారంతో శనివారం నాడు 100 మంది రైతులకు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా అందజేశారు.

**ఘనంగా విత్తనాల పంపిణీ**

చోడవరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎటపాక మండల వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, మండల సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్, టీడీపీ రాష్ట్ర నాయకులు ముమ్వా శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అర్హులైన 100 మంది రైతులకు ఒక్కొక్కరికి 30 కేజీల బరువు గల వరి విత్తనాల బ్యాగులను తమ చేతుల మీదుగా పంపిణీ చేశారు.


**దాతృత్వానికి జేజేలు..**

**పీఠాధిపతికి సన్మానం**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తున్న విత్తనాలకు, రైతులు చెల్లించాల్సిన మిగతా మొత్తాన్ని హైదరాబాద్‌కు చెందిన శ్రీ జగదాంబ త్రిశక్తి పీఠాధిపతి తాళ్లూరి బెనారస్ బాబు స్వయంగా భరించి రైతులకు ఉచితంగా అందించడం వారి దాతృత్వానికి నిదర్శనమన్నారు. సాగు ఖర్చులు పెరిగి ఇబ్బంది పడుతున్న తరుణంలో ఈ సాయం రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

**రైతుల కృతజ్ఞతలు**

తమకు అండగా నిలిచిన పీఠాధిపతి బ్రహ్మశ్రీ తాళ్లూరి బెనారస్ బాబును ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక రైతులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల వ్యవసాయ అధికారి దుర్గా రమేష్, స్థానిక సచివాలయ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు చోడవరం గ్రామానికి చెందిన పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.





# ఇనుగుర్తిలో-పాఠశాలల నూతన భవనానికి భూమిపూజ

ఉన్నత, ప్రాథమిక పాఠశాలల భవనానికి రూ.6కోట్లు మంజూరు చేయించి,తన నిధుల నుంచి కోటి రూపాయలు విడుదల చేసిన ఎంపీ రవిచంద్ర

**మహబూబాబాద్ :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం ఇనుగుర్తి మండల కేంద్రంలో తాను చదువుకున్న పాఠశాలలు శిథిలావస్థకు చేరుకోవడాన్ని చూసి తట్టుకోలేక వాటికి నూతన భవన నిర్మాణానికి రూ. 7 కోట్లు మంజూరు చేయించారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు కొత్తగా అధునాతన భవనాన్ని నిర్మించేందుకు గాను శుక్రవారం భూమి పూజ జరిగింది. పాఠశాల ఆవరణలో ఎంపీ రవిచంద్ర పెద్దన్న వద్దిరాజు కిషన్ ఆధ్వర్యాన జరిగిన ఈ పూజా కార్యక్రమానికి సర్పంచ్, నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు హాజరయ్యారు. ఎంపీ రవిచంద్ర ఈ పాఠశాలలకు కొత్తగా భవనాన్ని నిర్మించడానికి గాను బీపీసీఎల్, ఎచ్పీసీఎల్, ఐఓసీఎల్, ఓఎన్జీసీ వంటి చమురు సంస్థల ఉన్నతాధికారులతో పలు మార్లు సంప్రదింపులు జరిపి రూ.6 కోట్లు మంజూరు చేయించారు.అలాగే,తన ఎంపీ నిధుల నుంచి కోటి రూపాయలు విడుదల చేశారు,మొత్తం 7 కోట్ల రూపాయలతో ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు కొత్త అధునాతన భవనాన్ని నిర్మిస్తారు.ఇందులో తరగతి గదులతో పాటు ప్రహరీ గోడ,మరుగుదొడ్ల నిర్మాణం జరుగుతుంది, తాగునీటి వసతి కూడా కల్పిస్తారు.ఎంపీ రవిచంద్ర తాను పుట్టినగడ్డలో విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలలు శిథిలావస్థకు



చేరడాన్ని చూసి తట్టుకోలేక వాటికి కొత్త భవనాన్ని నిర్మించడానికి గాను తీసుకున్న చొరవ, చేసిన కృషిని ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,పెద్దలు,గ్రామస్తులంతా కొనియాడుతూ,ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.భూమిపూజ కార్యక్రమంలో సర్పంచ్ కుమార స్వామి, ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, మాజీ సర్పంచ్ దార్ల రామూర్తి, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ దీకొండ వెంకన్న, ఎంపీ వద్దిరాజు తమ్ముడు పెద్ద వెంకటేశ్వర్లు, అధికారులు, గ్రామ పెద్దలు చంద్రయ్య, గంజి శ్రీనివాస రెడ్డి, రాజేంద్ర రెడ్డి, గుజ్జునురి బాబురావు, వెంకన్న, బైరి అశోక్, వార్డు సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో లిక్కర్ అమ్మకాలలో విస్కీదే టాప్

**హైదరాబాద్ :** తెలంగాణ మద్యం విక్రయాల్లో అత్యధిక – వాటా విస్కీదేనని గణాంకాలు చెబుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాలతో – పోలిస్తే.. తెలంగాణలో మద్యం ప్రియులు.. విస్కీకే ఎక్కువప్రాధాన్య మిస్తున్నారు. ఇక త్వరలోనే తెలంగాణలో మద్యం ధరలు “ పెంచేందుకు సర్కార్ ప్రయత్నాలు చేస్తుండటంతో.. విస్కీ లవర్స్కు షాక్ – తప్పదనే వాదనలువినిపిస్తున్నాయి. మద్యం ధరల పెంపు ప్రతిపాదనలతోమందుబాబుల్లో తెలియని ఆందోళన నెలకొంది. తెలంగాణలోని ఏ వైన్స్, ఏ బార్లోకి వెళ్లినా విస్కీ అమ్మకాలే ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుతం వేసవి కాలం సందర్భంగా ఎండవేడిమిని తట్టుకునేందుకు మద్యం ప్రియులు.. చల్లని బీర్లు తాగుతున్నా.. విస్కీ అమ్మకాలే అత్యధికంగా ఉన్నాయని లెక్కలు చెబుతున్నాయి. తెలంగాణ మద్యం మార్కెట్లో విస్కీదే సింహభాగం ఉంటుంది. తక్కువ ధర బ్రాండ్ల మద్యం దగ్గరి నుంచి ఖరీదైన బ్రాండ్ల వరకు మందుబాబులు విస్కీకే ఓటేస్తున్నారు. మరీ ముఖ్యంగా దక్షిణ భారతదేశ రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో విస్కీ వినియోగం అత్యధికంగా ఉంది. ఇదే సమయంలో.. తొందర్లోనే రాష్ట్రంలో మద్యం ధరలు పెంచేందుకు అధికారులు కసరత్తులు చేస్తున్న నేపథ్యంలో విస్కీ ప్రియుల జేబుకు చిల్లు తప్పదనే వాదనలు వ్యక్తం అవుతున్నాయి. 2026లో మద్యం మార్కెట్ గణాంకాల ప్రకారం.. తెలంగాణలో అమ్ముదు అవుతున్న ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్లో ఖ 5 – విస్కీవాటా ఏకంగా 84.89 శాతం ఉన్నట్లు వెల్లడైంది. దీంతో దేశంలోనే – అత్యంత ఎక్కువ విస్కీ విక్రయించే రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఒకటిగా నిలిచింది. ఇది కర్ణాటకలో 76.50 శాతం, ఆంధ్రప్రదేశ్లో 55 శాతం మాత్రమే ఉంది. మరోవైపు.. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో ఇప్పటికీ బ్రాండీ వినియోగమే ఎక్కువగా ఉండటం గమనార్హం. 3 హైదరాబాద్ లోని ఐటీ, సర్వీస్ సెక్టార్ ఉద్యోగుల్లో పెరుగుతున్న డిమాండ్ కారణంగా బ్రీజర్ల వాటా 3.32 శాతంగా నమోదైనట్లు గణాంకాలు 3 పేర్కొంటున్నాయి. తెలంగాణలో విస్కీ అంటే కేవలం మద్యం మాత్రమే కాదని.. సామాజిక జీవనంలో ఒక భాగమైపోయిన అలవాటు గా మరిపోయేందని చెప్పవచ్చు. మద్యం ధరలు




పెరిగితే.. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలోని కుటుంబాలు, రిటైల్ వ్యాపారులు, హాస్పిటాలిటీ రంగంపై ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణలో మీడియం, ప్రీమియం విస్కీ బ్రాండ్లకు క్రమంగా డిమాండ్ పెరుగుతోంది. మొత్తం విస్కీ అమ్మకాల్లో 45.9 శాతం క్వార్టర్ రూ.170 నుంచి రూ.260 మధ్య ధర కలిగిన బాటిళ్లే ఉండటం గమనార్హం. ఇక రూ.110 ధర కలిగిన క్వార్టర్ల వాటా 22.69 .. . 140-160 6 2 21.07 అమ్మకాలు అయినట్లు లెక్కలు చెబుతున్నాయి. అదే సమయంలో రూ.270-రూ.350 ధరల ప్రీమియం విస్కీల వాటా 6.54 శాతం కాగా.. రూ.350 కంటే ఎక్కువ ధర కలిగిన ప్రీమియం బ్రాండ్ల వాటా 3.8 శాతంగా ఉంది. తెలంగాణలో అమ్ముడయ్యే ప్రతీ 10 ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ బాటిళ్లలో దాదాపు 9 బాటిళ్లు విస్కీయే కావడం విశేషం. ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్లో విస్కీ తర్వాత బ్రాందీ నిలిచింది. బ్రాండీ వాటా కేవలం 9.21 శాతం మాత్రమే ఉంది. ఆ తర్వాత వోడ్కా 1.24 శాతం, వైన్ 0.88 శాతం, రమ్ 0.32 శాతం, జిన్ 0.09 శాతం, లిక్యూర్ 0.04 శాతం, టెకిలా కేవలం 0.01 శాతం మాత్రమే వాటాను కలిగి ఉన్నాయి. ఒకప్పుడు దక్షిణ భారత రాష్ట్రాల్లో బ్రాందీకి భారీగా డిమాండ్ ఉండేది. అయితే తెలంగాణలో ప్రస్తుతం అది భారీగా తగ్గిపోయింది. బ్రాండీ విభాగంలో కూడా రూ.150 నుంచి రూ.200 మధ్య ధరల ఉత్పత్తులే 63.99 శాతం అమ్మకాలను సాధిస్తున్నాయి. మరోవైపు.. తెలంగాణలో బీర్ అమ్మకాల్లో కూడా కీలక మార్పులు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు స్ట్రాంగ్ బీర్కు ఎక్కువ ఆదరణ ఉండగా.. ప్రస్తుతం లైట్ బీర్ వైపు మందుబాబులు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. మొత్తం బీర్ అమ్మకాలలో లైట్ బీర్లు 55.97 శాతం ఉండగా.. 44.03 శాతం స్ట్రాంగ్ బీర్ల వాటా నమోదైంది. మార్కెట్ వర్గాల ప్రకారం.. తక్కువ ఆల్కహాల్ ఉన్న పానీయాల వైపు యువత మొగ్గు చూపుతున్నారని తెలుస్తోంది.

# ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తుంది

**హైదరాబాద్ :** ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొంతమంది కార్మిక సంఘాల నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన అన్నారు.ఆర్టీసీ సమ్మె సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్తో లతో కలిసి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారులు ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి,ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రతి కార్మిక సంఘం నుంచి ఇద్దరు చొప్పున దాదాపు 30 మంది కార్మిక సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా 14 గంటల పాటు చర్చించి అందరి ఆమోదంతో ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి గుర్తు చేశారు.సమావేశంలో మొత్తం 32 డిమాండ్లలో 29 అంశాలు ఆర్టీసీ యాజమాన్యం పరిధిలో, మూడు అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నట్లు నిర్ణయించడం జరిగిందన్నారు. యాజమాన్యం పరిధిలో ఉన్న 29 అంశాల పరిష్కారానికి ఈడి ల కమిటీ ద్వారా ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పరిధిలో ఉన్న మూడు కీలక అంశాలైన ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికలు, 2021 పీఆర్సీ, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం.పీఆర్సీ విషయంలో ప్రభుత్వం



ప్రకటించిన 11 శాతం జూలై నెల జీతాల నుంచే అమల్లోకి రానుందని తెలిపారు.ఆర్టీసీ కార్మికుల మొదటి డిమాండ్ ఆర్టీసీ గుర్తింపు సంఘాలు ఎన్నికలు అని ఇప్పుడు మాట మార్చి ప్రజలను,కార్మికులను పక్కదోవ పట్టించడం సరికాదన్నారు.ఆర్టీసీ విలీనానికి సంబంధించి విధివిధానాలు రూపొందించే అధికారుల కమిటీలో కార్మిక ప్రతినిధులు తప్పనిసరిగా ఉండాలని సమావేశంలో కార్మికులు ఏకగ్రీవంగా నిర్ణయించారని మంత్రి పేర్కొన్నారు. అయితే ఆ కమిటీలో ఉండే కార్మిక నాయకులు గుర్తింపు పొందిన సంఘం నుంచి ఉండాలంటే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయం అందరి సమక్షంలో తీసుకున్నామని వెల్లడించారు.

## పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి:

## జిల్లా కలెక్టర్ కె. హైమావతి.



**సిద్ధిపేట :** నేడు నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కె. హేమావతి ఒక ప్రకటనలో తెలిపారు.వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా 94,321 అర్హులైన 0-5సంవత్సరల పిల్లలకు చుక్కలు వేసేందుకు 568 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు, కార్యక్రమం విజయవంతం కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్ రాజ్ నేతృత్వంలో 57 మంది సూపర్వైజర్ల, డివై, డీఎంహెచ్వో లు, ప్రోగ్రామ్ ఆఫీసర్ల పర్యవేక్షణలో 32 ట్రాన్సిస్ట్ పాయింట్లను బస్టాండు, రైల్వేస్టేషన్లో, పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఇవే కాకుండా మొబైల్ టీం ల ద్వారా సమస్యాత్మక ప్రదేశాల్లో ఇటుక బట్టీలు, భవన నిర్మాణ రంగాల ప్రాంతంలో, సిమెంట్ ఫ్యాక్టరీలు, క్వారీలు, బిక్షాటన కొరకు వలస వచ్చిన వారి అర్హులైన పిల్లలను గుర్తించి చుక్కలు వేస్తారని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్యం కేంద్రాలు, బస్తీ దవాఖాన్ లో, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు తదితర ప్రాంతాల్లో పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలను సిద్ధం చేశామని చెప్పారు. అప్పుడే పుట్టిన బిడ్డను మొదలుకొనిఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంతో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బందికి శిక్షణతో పాటు అవసరమైన సూచనలు అందించామని తెలిపారు.

## ములుగు జిల్లాలో విషాదం..

## పిడుగుపాటుకు 21 ఆవులు మృతి

**ములుగు :** పిడుగుపాటుకు గురయిన 21 ఆవులు మృతి చెందాయి. తాడ్వాయి మండలం అంకంపల్లిలో ఘటన చోటు చేసుకుంది. శనివారం భారీ వర్షం కురిసే సమయంలో పొలంలో కట్టి ఉంచిన ఆవులపై పిడుగు పడింది. ఘటనలో ౧ 21 పశువులు అక్కడికక్కడే మరణించడంతో రైతు సమ్మయ్య బోరుమని విలపించాడు. ౧ ఊహించని ఘటనతోగ్భ్రాంతిలో అంకంపల్లి గ్రామస్థులు పడిపోయారు. ౧ ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేస్తున్నాడు.

## జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదం..

## కథలాపూర్ తహసీల్దార్కు తీవ్ర గాయాలు

**జగిత్యాల :** జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కథలాపూర్ తహసీల్దార్ కు తీవ్ర గాయాలయ్యాయి. కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామ శివారులో ఘటన జరిగింది. తహసీల్దార్ రమేష్ ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తహసీల్దార్ రమేష్ ను ౧ మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

## తెలంగాణకు మరణ శాసనంగా

## మారిన రేవంత్ అజ్ఞానం

**హైదరాబాద్ :** తన రాజకీయ గురువుకు ‘గురుదక్షిణ’గా రాష్ట్ర జలహక్కులను తాకట్టు పెడుతున్న రేవంత్.. తెలంగాణను ముంచే ‘ముంపు మేస్త్రి’గా మారాడని మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆరోపించారు. నదీ జలాలపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి అజ్ఞానం.. నేడు తెలంగాణకు మరణ శాసనంగా మారింది. కేసీఆర్ గారు పోరాడి సాధించిన ప్రాజెక్టుల అనుమతులను గాలికి వదిలేసి.. తన రాజకీయ స్వార్థం కోసం రాష్ట్ర భవిష్యత్తును రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దల కాళ్ల దగ్గర తాకట్టు పెడుతున్నాడు.. కర్ణాటక, ఏపీ అక్రమ ప్రాజెక్టులతో తెలంగాణను ముంచుతుంటే.. అడ్డుకోవాల్సిన సీఎం వారితో కలిసి సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని అయన అన్నారు. మంత్రి ఉత్తమ్ను బయటపెట్టి.. ఏపీ అధికారితో సీక్రెట్ మీటింగ్ లో ముగ్గురు సీఎంలు చేసుకున్న ఆ ‘చీకటి ఒప్పందం’ ఏంటో రేవంత్ బయటపెట్టాలి. నదుల అనుసంధానం పేరిట ఏపీ జలదోపిడీకి రెడ్ కార్పెట్ వేస్తూ.. తెలంగాణ సమ్మక్క సాగర్ ప్రాజెక్టును రేవంత్ బలిపెడుతున్నాడు. కూలగొట్టే హైడ్రాకు ‘హిట్లర్’ స్ఫూర్తన్న రేవంత్ రెడ్డి.. మన నీళ్లు ఎత్తుకుపోతుంటే ఫిడేల్ వాయించిన ‘నీరో చక్రవర్తి’లా చోద్యం చూస్తున్నాడు. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో ఏకంగా 383 టీఎంసీల అనుమతులు సాధిస్తే.. ఈ కాంగ్రెస్ సర్కార్ రెండున్నరేళ్లలో కనీసం ఒక్క టీఎంసీకి కూడా అనుమతి సాధించలేదని అన్నారు.

## కోటి మహిళా యూనివర్సిటీలో

## విద్యార్థుల అందోళన

**హైదరాబాద్ :** ఫీజు రియంబర్స్మెంట్, లో అర్హులైన పేద విద్యార్థుల నుండి, కోటి మహిళా యూనివర్సిటీలో, జరుగుతున్న అడ్మిషన్ల రోజున, విద్యార్థులు తమ చదువుతున్న కోర్సు సంబంధించిన ఫీజు మొత్తం చెల్లించాలని, కళాశాల యాజమాన్యం, ఆదేశాలు జారీ చేయడంతో, విద్యార్థులు ఒక్కసారిగా ఆందోళన గురయ్యారు, ఈ విషయం తెలుసుకున్న ఏబీవీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రాజు, కళాశాల చేరుకొని, విద్యార్థుల పక్షాన నిలబడి, ఆందోళనకు దిగారు, ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ,, ప్రభుత్వం ఇచ్చిన జీవో 7 8 9 ప్రకారం, విద్యార్థులు అడ్మిషన్ రోజున ఎలాంటి డబ్బులు చెల్లించని అవసరం లేదని ఉన్నప్పటికీ, ఆ జీవోను, విసి ధనుంజయ తుంగలో తొక్కి, విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తుండడంతో, విద్యార్థులు వారి తండ్రులు ఒక్కసారిగా ఆందోళన బాటన పట్టారు, దీంతో స్పందించిన వీసీ ధనుంజయ, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి, విద్యార్థులకు న్యాయం చేస్తానని, హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఏబీవీపీ వాళ్ళు తల్లిదండ్రులు ఆందోళన విరమించారు.

## తాండూరు లో..డబుల్ బెడ్ రూమ్

## ఇళ్ల ఎంపిక రసా భసా

**ఏక పక్షంగా ఎంపిక చేస్తున్నారని బీ ఆర్ ఎస్, బీజేపీ కౌన్సిలర్స్ నిరసన**
**మున్సిపల్ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత**
**ఎమ్మెల్యే రాకను అడ్డగింత**
**పోలీస్ పహారా మధ్య సమావేశం నిర్వహణ**

వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణి కార్యక్రమం ప్రతిపక్ష బీఆర్ఎస్,బీజేపీ కౌన్సిలర్స్, నేతల నిరసన తో రసా భసా గా మారింది. నిబంధనలకు వీరుద్ధంగా లబ్దిదారులను ఎంపిక చేస్తున్నారని మున్సిపల్ కార్యాలయం ముందు లబ్ధిదారులతో కలిసి ప్రతిపక్ష నేతలు ధర్నా చేశారు. ఈసందర్భంగా సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి భారీ పోలీస్ బందొబస్తు మధ్య అక్కడికి చేరుకొన్నారు. దీంతో అక్కడే ఉన్న ప్రతిపక్ష కౌన్సిలర్స్ ఎమ్మెల్యే రాకను అడ్డుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అక్కడే ఉన్న కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు వ్యతిరేక నినాదాలతో తోపులాట జరిగింది. ఒకదశ లో పరిస్థితి చేయి దాటీ ఒకరినొకరు కొట్టుకొనే దాక వెళ్ళింది. సకాలంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి గొడవను సద్దుమనిగేలా చేశారు.సుమారు గంట తర్వాత పోలీసుల పహారా నడుమ సమావేశం కొనసాగించి, ఎమ్మెల్యే, అడిషనల్ కలెక్టర్, ఛైర్పర్సన్, వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్స్, పట్టణ ప్రజల మధ్య డబుల్ బెడ్ రూం లబ్దిదారుల ఎంపిక చేశారు.

## అనుమానం పెనుభూతం అయింది

**భర్త, అత్తల వేధింపులతో గర్భిణి ఆత్మహత్య**

**మెదక్ :** మెదక్ జిల్లాలో దారుణం జరిగింది. గర్భంలోని శిశువుకి డీఎన్ఏ టెస్టు చేయాలని భర్త, అత్త వేధించడంతో గర్భిణీ ఆత్మహత్య చేసుకుంది. అల్లాదుర్గ్ మండలం గడిపెద్దపూర్లో ఘటన జరిగింది. ఏడాదిన్నర క్రితం సుస్మిత, అభిలాష్కి పెళ్లి జరిగింది. ప్రస్తుతం సుస్మిత 5 నెలల గర్భిణీ. సేస్మితపై అనుమానంతో గర్భంలోని శిశువుకి డిఎన్ఏ టెస్ట్ చేయాలని భర్త, అత్త హింసించారు. దాంతో సుస్మిత మనస్తాపంతో ఇంట్లో ఎవరు లేని టైంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

# బిజినెస్

## లీటరుకు 71 కిమీ మైలేజ్.. ఈ బైక్ ధర ఎంతంటే?



హీరో మోటోకార్ప్ తన ఎంట్రీ లెవల్ కమ్యూటర్ మోటార్‌సైకిల్ అయిన ప్యాషన్ ప్లస్ కొత్త వేరియంట్ లాంచ్ చేసింది. ఇది ఫీచర్ అప్‌గ్రేడ్‌లతో పాటు మెరుగైన భద్రతను అందించే లక్ష్యంతో రూపుదిద్దుకుంది. దీని ధర రూ.84,128 (ఎక్స్ షోరూమ్, ఢిల్లీ). కొత్త వేరియంట్‌లో స్టాండర్డ్ డ్రమ్ బ్రేక్‌కు బదులుగా.. ముందు వైపు డిస్క్ బ్రేక్‌ను అమర్చారు. ఈ అప్‌గ్రేడ్ ముఖ్యంగా అకస్మాత్తుగా బ్రేక్ వేయాల్సి వచ్చే పట్టణ ప్రాంతాల్లో, మెరుగైన బ్రేకింగ్ పనితీరును, నియంత్రణను అందిస్తుందని భావిస్తున్నారు. కొత్త ప్యాషన్ ప్లస్ డిస్క్ హెవీ గ్రే, నెక్సస్ బ్లూ, డార్క్ ఇండస్ట్రియల్ గ్రే, పెర్ల్ రెడ్ అనే నాలుగు డ్యూయల్ టోన్ రంగులలో అందుబాటులో ఉంది. బ్రేకింగ్ అప్‌గ్రేడ్‌తో పాటు, ప్యాషన్ ప్లస్ డిస్క్ పూర్తిగా డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌ను కూడా పొందుతుంది. ఈ కన్సోల్‌లో రియల్ టైమ్ మైలేజ్ ఇండికేటర్, లో ఫ్యూయెల్ వార్నింగ్, సర్వీస్ రిమైండర్స్, కాల్ అండ్ ఎస్ఎంఎస్ అలర్ట్‌ల కోసం బ్లూటూత్ కనెక్టివిటీ వంటి ఫీచర్లు ఉన్నాయి. అంతే కాకుండా.. ఈ మోటార్‌సైకిల్‌లో ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంప్, అదనపు భద్రత కోసం సైడ్ స్టాండ్ ఇంజిన్ కట్ ఆఫ్ ఫీచర్, ఖూదీ ఛార్జింగ్ పోర్ట్, యుటిలిటీ స్టోరేజ్ కంపార్ట్‌మెంట్ వంటివి కూడా ఉన్నాయి. మెకానికల్‌గా ఎలాంటి మార్పులు లేవు. కాబట్టి అదే 100 సీసీ ఇంజన్‌తో పనిచేస్తుంది, ఇది 8,000 ఆర్‌పీఎమ్ వద్ద 5.9 కిలోవాట్ల పవర్, 6,000 ఆర్‌పీఎమ్ వద్ద 8.05 ఎన్ఎమ్ పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజన్ హీరో ఐ3ఎస్ (ఐడిల్ స్టాప్-స్టార్ట్ సిస్టమ్)తో కలిసి పనిచేస్తుంది. ఇది ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ బైక్ 71 కిమీ/లీ మైలేజ్ ఉస్తుందని కంపెనీ చెబుతోంది.

## రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో
# చేతికి రూ.35 లక్షలు

నెలాఖరున జీతం లేదా సంపాదన ఎంత ఉన్నప్పటికీ, భవిష్యత్తులో ఎవరి ముందూ చేతులు చాచాల్సిన అవసరం లేకుండా ఉండేందుకు పొదుపు చేయడం అవసరం. కానీ ఈ ద్రవ్యోల్బణ యుగంలో రోజువారీ జీవితంలోని అన్ని ఖర్చులను భరిస్తూ పొదుపు చేయడం ఎల్లప్పుడూ సాధ్యం కాదు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, మీకు తపాలా కార్యాలయం వారి ఒక పథకం గురించి తెలియజేస్తున్నాము. దీని ద్వారా మీరు ప్రతిరోజూ కేవలం 50 రూపాయలు పొదుపు చేయడం ద్వారా 35 లక్షల వరకు నిధిని సృష్టించుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పథకమే 'గ్రామ సురక్షా యోజన'. దీని గురించి తెలుసుకుందాం..




**ఈ పథకం ప్రత్యేకత ఏమిటి?**

పోస్ట్ ఆఫీస్ గ్రామ సురక్షా యోజన అనేది గ్రామీణ తపాలా జీవిత బీమా కింద ప్రభుత్వం నడిపే ఒక పూర్తి జీవిత బీమా పాలసీ. దీనిని బీమా, దీర్ఘకాలిక పొదుపుల కలయికగా చూడవచ్చు. ఇది చిన్న పెట్టుబడిపై మంచి రాబడిని అందిస్తుంది. ఈ పథకంలో పెట్టుబడి పెట్టాలనుకునే వారు భారతీయులై ఉండాలి. 19 నుంచి 55 సంవత్సరాల మధ్య వయసు ఉండాలి. 55 ఏళ్లు, 58 సంవత్సరాలు, 60 ఏళ్లు ఇలా ఈ మూడింట్లో ఒకదానిని మెచ్యూరిటీ పీరియడ్?గా ఎంచుకోవచ్చు. ఈ స్కీమ్‌లో కనిష్ఠంగా రూ.10,000 నుంచి గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. నెలవారీగా, మూడు నెలలు, ఆరు నెలలకు ఓసారి ప్రీమియంలు చెల్లించవచ్చు.

**ప్రయోజనాలు:**

ఈ పథకం కింద 80 ఏళ్లు నిండిన వ్యక్తికి మెచ్యూరిటీ మొత్తాన్ని అందిస్తారు. ఒకవేళ పాలసీదారుడు మరణిస్తే.. ఈ మొత్తాన్ని నామినీకి అందిస్తారు. పథకంలో చేరిన మూడు సంవత్సరాల తరవాత పాలసీదారుడు ఈ పథకాన్ని నిలిపేయవచ్చు. అయితే పథకంలో చేరిన 5 సంవత్సరాల లోపు సరెండర్? చేస్తే బోనస్? రాదు. పథకంలో చేరిన నాలుగు సంవత్సరాల తర్వాత లోన్? తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ పాలసీలో అతిపెద్ద హైలైట్ తపాలా శాఖ అందించే బోనస్. తపాలా శాఖ ప్రకటించిన ప్రకారం ప్రతి రూ.1,000కి సంవత్సరానికి రూ.60ల బోనస్? అందుతుంది.

**నెలకు ఎంత ప్రీమియం చెల్లించాలి?**


ఈ గ్రామ సురక్ష యోజన స్కీమ్‌లో చేరిన వ్యక్తి ప్రతి నెలకు ఎంత కట్టాలి అనేది మీ వయసు, మెచ్యూరిటీ పీరియడ్?, బీమా మొత్తం వంటి వాటి మీద ఆధారపడి ఉంటుందని గుర్తించుకోండి. ఉదాహరణకు ఒక వ్యక్తి 19 సంవత్సరాల వయస్సులో రూ.10 లక్షల బీమా పాలసీ తీసుకుని 55 ఏళ్ల మెచ్యూరిటీ ఎంచుకుంటే అతను నెలకు రూ.1,515 లను ప్రీమియంగా చెల్లించాలి. అంటే రోజుకు 50 రూపాయలు. అతను 58 సంవత్సరాలు అయితే నెలకు రూ.1,463, 60 సంవత్సరాల వరకు స్కీమ్‌లో ఉంటే నెలకు రూ.1,411లను చెల్లించాలి. ప్రీమియం సకాలంలో చెల్లించకపోతే 30 రోజుల్లోపు డిపాజిట్ చేయవచ్చు.

**రాబడి ఎలా ఉంటుంది ?:**

మీరు స్కీమ్‌లో ఎన్ని సంవత్సరాలు పొదుపు చేశారు.. అనే దాని ఆధారంగా రాబడిని నిర్ణయిస్తారని గుర్తించుకోండి. మీరు 55 ఏళ్ల వరకు స్కీమ్‌లో పెట్టుబడి పెడితే మీకు రూ.31.60 లక్షలు, అదే 58 ఏళ్లు అయితే 32.40 లక్షలు, 60 ఏళ్ల వయస్సు వరకు పెట్టుబడి పెడితే రూ.34 లక్షలు మెచ్యూరిటీ సమయంలో వస్తాయి.

## ఛత్తీస్‌గఢ్ పంట పండింది..! బయటపడ్డ భారీ వజ్రాల గని

ఛత్తీస్‌గఢ్ ఖనిజ సంపద ముఖచిత్రాన్ని మార్చేసే దిశగా ఒక కీలక అడుగు పడింది. రాష్ట్రంలో భారీ వజ్రాల గని ఉనికి చాటుకుంది. న్యూఢిల్లీలో జరిగిన ఎన్ఎమ్‌డిసి-సిఎమ్‌డిసి లిమిటెడ్ (చీజూ) డైరెక్టర్ల బోర్డు సమావేశంలో, మహాసముంద్ జిల్లాలోని 'బలోడా-బెల్ముండి' డైమండ్ బ్లాక్‌లో డ్రిల్లింగ్‌ను ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ ప్రాంతంలో ఉన్న అసలైన వజ్ర నిల్వలను శాస్త్రీయంగా అంచనా వేయడానికి, భవిష్యత్తులో వాణిజ్యపరంగా తవ్వకాలు జరపడానికి ఈ నిర్ణయం ఎంతో కీలకం కానుంది. చీజూ సంస్థ ఇప్పటికే ఈ ప్రాంతంలో ప్రవాహ అవక్షేప నమూనాల సేకరణ, భూభౌతిక సర్వేలు, లక్షిత డ్రిల్లింగ్ ద్వారా వజ్రాలు లభించే 'కింబర్లైట్ పైపు'ను గుర్తించింది. ఇక్కడి నుండి సేకరించిన సుమారు 200 టన్నుల భారీ నమూనాను మధ్యప్రదేశ్‌లోని ఎన్ఎమ్‌డిసి 'పన్నా డైమండ్ ప్రాసెసింగ్ ప్లాంట్'లో పరీక్షించగా.. 1.22 క్యారెట్ల బరువున్న ఐదు సహజ వజ్రాలు లభించాయి. దీంతో ఇక్కడ వజ్రాల నిక్షేపాలు ఉన్నట్లు శాస్త్రీయంగా నిర్ధారణ అయింది. కెనడా, ఆస్ట్రేలియా, బోట్స్వానా, దక్షిణాఫ్రికా వంటి అంతర్జాతీయ దేశాల అనుభవాల ప్రకారం.. ప్రారంభంలో ఇలాంటి ఫలితాలు వస్తే, భవిష్యత్తులో అక్కడ భారీ వాణిజ్య నిల్వలు బయటపడే అవకాశం ఉంది. అందువల్ల ఈ ప్రాజెక్టును దేశంలోనే అత్యంత కీలకమైన ఖనిజ ప్రాజెక్ట్‌గా భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన చీఈజ లిమిటెడ్, ఛత్తీస్‌గఢ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ భాగస్వామ్యంతో ఏర్పడిన జాయింట్ వెంచరే ఈ చీజూ. ఇప్పటివరకు కేవలం ఇనుప ఖనిజ ప్రాజెక్టులపైనే దృష్టి పెట్టింది ఈ సంస్థ. ఇప్పుడు బహుళ-ఖనిజ అభివృద్ధి వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో వజ్రాల గనితో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన ఇనుప ఖనిజ ప్రాజెక్టులను కూడా సమీక్షించారు. బైలాడిల డిపాజిట్-4లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 10 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని



నిర్దేశించుకోగా, దీనిని క్రమంగా ఏటా 70 లక్షల టన్నులకు పెంచనున్నారు.

## వికాస్, అభిరథ్ విధ్వంసం..
# హైదరాబాద్ హ్యాట్రిక్

టీజీ20 లీగ్ 2026లో హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ వరుస విజయాలతో దూసుకుపోతుంది. వరుసగా మూడో మ్యాచ్‌లో విజయం? సాధించి హ్యాట్రిక్ నమోదు చేసింది. ఇవాళ జరిగిన 12వ మ్యాచ్‌లో మెదక్ ఫాల్కన్స్‌పై 46 పరుగుల తేడాతో గెలుపొందింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 240 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్లు అభిరథ్ రెడ్డి (59), వికాస్ రెడ్డి (93) విధ్వంసకర అర్ధ శతకాలతో విరుచుకుపడ్డారు. ఆఖర్లో గడుగు గణేశ్ (22 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. మెదక్ బౌలర్లలో విక్రమ్ నాయక్, ఘాజీ అబ్బాస్ చెరో 2 వికెట్లు తీయగా.. వరుణ్, కార్తికేయ, రవితేజ, అశ్విన్ రామ్ తలో వికెట్ తీశారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనను మెదక్ కూడా ధీటుగానే ప్రారంభించినప్పటికీ.. 12వ ఓవర్ తర్వాత ?స్వల్ప విరామాల్లో 6 వికెట్లు కోల్పోయి ఓటమిపాలైంది. అజయ్ దేవ్ గౌడ్ (4-0-20-4), ప్రణవ్ వర్మ (4-0-35-2) అద్భుతంగా బౌలింగ్ చేసి మెదక్‌కు దెబ్బకొట్టారు. శ్రీనికేత్, నితన్ నాయక్ తలో వికెట్ తీశారు. మెదక్ బ్యాటర్లలో విక్రమ్ నాయక్ (75) ఒంటరిపోరాటం చేశాడు. వరుణ్ యెర్రమ్ (38), రవితేజ (31), ఇషాన్ శర్మ (27) రెండంకెల స్కోర్లు చేయగా.. మిగతా ఆటగాళ్లంతా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. ఈ గెలుపుతో



హైదరాబాద్ రన్‌రేట్‌ను భారీగా మెరుగుపర్చుకొని పాయింట్ల పట్టికలో సోలోగా అగ్రస్థానంలో నిలిచింది.

## విరాట్ కోహ్లికి సంబంధించి బిగ్ న్యూస్

భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లికి సంబంధించి ఓ బిగ్ న్యూస్ అందింది. త్వరలో అతడు వన్డే సిరీస్ కోసం ఇంగ్లండ్‌కు వెళ్లాల్సి ఉన్నా, ఇంకా బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు)లోనే ఉన్నాడు. విరాట్ ఐపీఎల్ 2026 ఫైనల్లో గాయపడిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి అతడు పునరావాస కార్యక్రమంలోనే ఉన్నట్లు తెలుస్తోంది.

గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఐపీఎల్ 2026 ఫైనల్లో విరాట్ హ్యామ్‌స్ట్రింగ్‌కు గాయమైంది. గాయం ఉన్నప్పటికీ అతడు మొత్తం ఇన్నింగ్స్ ఆడి జట్టుకు విజయాన్ని అందించాడు. అయితే ఆ తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు.

**ఫిట్‌నెస్ క్లియరెన్స్ వచ్చినట్టే.. కానీ..?**

ఇంగ్లండ్ సిరీస్‌కు ముందు విరాట్ జశీజులో ఫిట్‌నెస్ టెస్ట్ పూర్తి చేశాడని, అతడికి క్లియరెన్స్ కూడా లభించిందని పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. అందుకే అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అతడిని జట్టులోకి ఎంపిక చేసినట్లు సమాచారం. అయితే తాజాగా భారత అండర్-19 కెప్టెన్ ఆయుశ్ మాత్రేతో కలిసి విరాట్ జశీజులో కనిపించాడు. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో అతడు ఇంకా రిహాబిలిటేషన్‌లోనే ఉన్నాడా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇంగ్లండ్‌తో 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జులై 14 నుంచి ప్రారంభమవుతుంది. దీనికి ముందు భారత జట్టు ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడుతుంది. విరాట్ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం టీమిండియా ఐర్లాండ్‌తో రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడుతుంది. ఈ సిరీస్‌లో భాగంగా నిన్న జరిగిన తొలి టీ20లో భారత్ చిత్తుగా ఓడింది. విరాట్‌కు డిస్టల్ సెమిమెంబ్రానోసస్ టెండన్ టియర్ అనే అరుదైన హ్యామ్‌స్ట్రింగ్ గాయం అయినట్లు సమాచారం. ఇది మోకాలి వెనుక భాగంలో ఉండే హ్యామ్‌స్ట్రింగ్ కండరానికి సంబంధించిన గాయం. దీని నుంచి పూర్తిగా కోలుకోవడానికి సాధారణంగా 6 నుంచి 12 వారాలు పట్టే అవకాశం ఉంటుంది. గాయం తీవ్రతను బట్టి కొన్నిసార్లు శస్త్రచికిత్స కూడా అవసరమవుతుంది.

# స్పోర్ట్స్

## నబీకి నాలుగు వికెట్లు.. భారత్-ఏకు స్వల్ప ఆధిక్యం..!



మొదటి అనధికారిక టెస్టులో భారత ఏ బౌలర్ల ధాటికి రోజున్నరకే శ్రీలంక ఏ ఆలౌటైంది. అకీబ్ నబీ దార్(4-58) పేస్‌ను ఎదుర్కోలేక ఆతిథ్య జట్టు బ్యాటర్లు తోకముడవగా.. 330 రన్స్‌కే కుప్పకూలింది. దాంతో, భారత ఏ జట్టుకు 160 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లోనూ టీమిండియాకు శుభారంభమివ్వాలనుకున్న ఓపెనర్ సాయి సుదర్శన్(7) రిటైర్డ్ హర్టయ్యాడు. ప్రస్తుతం ఆయుష్ పాండే, దేవ్‌దత్ పడిక్కల్ ఆడుతున్నారు. గాలే స్టేడియంలో జరుగుతున్న మొదటి అనధికారిక టెస్టులో భారత ఏ పట్టుబిగించింది. రంజీ వీరుడు అకీబ్ నబీ(4-58) బంతితో విజృంభించగా మూడోరోజే శ్రీలంక ఏ కుప్పకూలింది. ఓవర్ నైట్ స్కోర్ 113/2తో ఇన్నింగ్స్ మొదలెట్టిన లంకను యశ్ ఠాకూర్(2-51) దెబ్బకొట్టాడు. అర్ధశతకంతో విసిగించిన నువనిందు ఫెర్నాండో(84)ను ఔట్ చేసిన ఠాకూర్ వికెట్ల వేటకు తెరతీశాడు. అంజల బండార(70)ను వెనక్కి పంపిన నబీ.. లోయర్ ఆర్డర్‌ను పడగొట్టాడు. నబీ ధాటికి శ్రీలంక ఏ 330 పరుగులకే ఆలౌటైంది.

**సాయి, జురెల్ సెంచరీ..**

ఓపెనర్ సాయి సుదర్శన్(132), ఆయుష్ పాండే(25)లు భారత ఏ జట్టుకు శుభారంభమిచ్చారు. తొలి వికెట్‌కు 92 రన్స్ జోడించిన సాయి.. ఆ తర్వాత దేవ్‌దత్ పడిక్కల్(12), రుతురాజ్ గైక్వాడ్(22)లతో విలువైన భాగస్వామ్యాలు నెలకొల్పాడు. షేక్ రషీద్(63), ధ్రువ్ జురెల్(141 నాటౌట్) మెరవగా.. తొలి రోజే 4 వికెట్ల నష్టానికి 333 రన్స్ కొట్టిన భారత్.. రెండో రోజూ జోరు చూపింది. రషీద్‌తో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన జురెల్ రెండో రోజు లంక బౌలర్లను పరీక్షించాడు. హర్ష్ దూబే(30)తో కలిసి స్కోర్ నాలుగొందలు దాటించాడు. దూబేను గుణశేఖర( 3-84) ఔట్ చేశాక 452-6 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది భారత ఏ.

# మైత్రీ మూవీ మేకర్స్‌తో నవీన్ పోలిశెట్టి పాన్ ఇండియా ప్రాజెక్ట్!



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నవీన్ పోలిశెట్టి తన తదుపరి క్రేజీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించేందుకు సర్వం సిద్ధం చేసుకున్నాడు. 'అనగనగా ఒక రాజు' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, వంద కోట్ల క్లబ్‌లో చేరి తన మార్కెట్ స్టామినాను నిరూపించుకున్న నవీన్.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా తన కొత్త సినిమాను లైన్లో పెట్టాడు. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ అయిన మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతుంది. నవీన్ పోలిశెట్టి మార్కెట్ పరిధిని దృష్టిలో ఉంచుకుని ఈ కలయికపై మైత్రీ సంస్థ చాలా నమ్మకంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రాకముందే నవీన్ పోలిశెట్టి సోషల్ మీడియా వేదికగా చేసిన ఒక వినూత్న ప్రమోషన్ ప్రస్తుతం నెట్టింట సంచలనంగా మారింది. సినీ ఇండస్ట్రీలోని నలుగురు టాప్ కమర్షియల్ డైరెక్టర్స్ ప్రశాంత్ నీల్, సుకుమార్, లోకేష్ కనగరాజ్, మరియు రిషబ్ శెట్టిలతో కలిసి దిగిన ఒక అదిరిపోయే ఫన్నీ రీల్‌ను ఆయన షేర్ చేశాడు. ఈ దర్శకుల సినిమాల బాక్సాఫీస్ వసూళ్లను ఉద్దేశిస్తూ.. దీనిని తన కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన 'రూ. 5000 కోట్ల ఫ్రేమ్' అని నవీన్ చమత్కరించాడు. ఈ వైరల్ వీడియో ద్వారా మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో తన తదుపరి చిత్రం రాబోతోందని నవీన్ క్లారిటీ ఇచ్చాడు. దీనికి స్పందనగా మైత్రీ మూవీ మేకర్స్ కూడా నవీన్‌ను తమ ప్రొడక్షన్ ఫ్యామిలీలోకి ఆహ్వానిస్తూ.. ఒక ఫుల్-ఆన్ ఎంటర్‌టైనర్ లోడింగ్ అవుతోందని వెల్లడించింది. అయితే ఈ సరికొత్త ప్రాజెక్ట్‌ను పూర్తి స్థాయి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించనున్నారు. 'సైరన్' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న తమిళ దర్శకుడు ఆంటోనీ భాగ్యరాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు సినీ వర్గాల్లో గట్టి ప్రచారం సాగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ కాంబినేషన్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. ప్రస్తుతం స్క్రిప్టింగ్, ప్రీ-ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసిన చిత్ర బృందం, త్వరలోనే షూటింగ్‌ను ప్రారంభించి, వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్లాన్ చేస్తోంది. నవీన్ పోలిశెట్టి అద్భుతమైన కామిక్ టైమింగ్, ఆంటోనీ భాగ్యరాజ్ టేకింగ్, మరియు మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువల కలయికలో రాబోతున్న ఈ చిత్రంపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు మరియు నటీనటుల అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుంది.

# బాలయ్యను పక్కనపెట్టిన బోయపాటి.. సూర్యతో పాన్ ఇండియా యాక్షన్ మూవీకి గ్రీన్ సిగ్నల్?



టాలీవుడ్‌లో మాస్ యాక్షన్ సినిమాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన దర్శకుడు బోయపాటి శ్రీను తన తదుపరి ప్రాజెక్ట్‌తో మరోసారి చర్చల్లో నిలిచారు. నందమూరి బాలకృష్ణతో వరుస బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన బోయపాటి, ఇప్పుడు కోలీవుడ్ స్టార్ హీరో సూర్యతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు సిద్ధమవుతున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. బోయపాటి శ్రీను కెరీర్‌లో అత్యంత విజయవంతమైన కాంబినేషన్ అంటే బాలకృష్ణతో చేసిన సినిమాలే. వీరిద్దరి కలయికలో వచ్చిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలను నమోదు చేశాయి. ముఖ్యంగా బాలయ్యను మాస్ అవతార్‌లో చూపించడంలో బోయపాటి తనదైన శైలిని ప్రదర్శించారు. ఈ చిత్రాలు ప్రేక్షకులను అలరించడమే కాకుండా, టాలీవుడ్‌లో ఈ కాంబినేషన్‌కు ప్రత్యేకమైన క్రేజ్‌ను తీసుకొచ్చాయి. అయితే బాలకృష్ణ మినహా ఇతర స్టార్ హీరోలతో బోయపాటి తెరకెక్కించిన కొన్ని చిత్రాలు ఆశించిన స్థాయిలో విజయాలు సాధించలేకపోయాయి. దీంతో తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో బోయపాటి మరింత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, తమిళ స్టార్ హీరో సూర్య కోసం బోయపాటి శ్రీను ఒక పవర్‌ఫుల్ యాక్షన్ కథను సిద్ధం చేశారట. ఇటీవల ఈ కథను సూర్యకు వినిపించగా, ఆయన కథపై సానుకూలంగా స్పందించినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. సూర్య నటనకు బోయపాటి మాస్ ఎలివేషన్స్, హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు జత అయితే ప్రేక్షకులకు కొత్త అనుభూతి కలిగే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను తెలుగు, తమిళంతో పాటు పలు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో రూపొందించే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఉత్తరాది ప్రేక్షకులను కూడా ఆకట్టుకునేలా కథ, యాక్షన్ ఎలిమెంట్స్‌ను రూపొందిస్తున్నారని సమాచారం. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు ప్రారంభమైనట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. ఇటీవల సూర్య నటించిన చిత్రాలు మంచి విజయాలను అందుకుంటున్నాయి. ఆయన ప్రస్తుతం వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక బోయపాటి-సూర్య కాంబినేషన్ నిజమైతే, అది దక్షిణాది సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌లలో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది. సూర్యతో బోయపాటి సినిమా గురించి ప్రస్తుతం పరిశ్రమలో విస్తృతంగా చర్చ జరుగుతున్నప్పటికీ, చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ కాంబినేషన్ నిజమైతే బోయపాటి శ్రీను మరోసారి మాస్ యాక్షన్ దర్శకుడిగా తన సత్తా చాటుకునే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# అల్లు అర్జున్ అట్లీ 'రాకా'లో రష్మిక మందన్న.. విలన్ పాత్రలో శ్రీవల్లి?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'రాకా' గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక క్రేజీ అప్‌డేట్ తెగ హల్‌చల్ చేస్తోంది. 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన అల్లు అర్జున్, రష్మిక మందన్న హిట్ కాంబో ఈ సినిమాతో మరోసారి రిపీట్ కాబోతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో బలమైన వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈసారి వీరిద్దరి కాంబినేషన్ మరింత విభిన్నంగా ఉండబోతోందని సమాచారం. ఇప్పటివరకు బన్నీతో కేవలం రొమాన్స్ చేసిన రష్మిక, ఈ సినిమాలో సరికొత్తగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుందని టాక్ నడుస్తోంది. కథను పూర్తిగా మలుపు తిప్పే ఒక కీలకమైన పాత్ర కోసం దర్శకుడు అట్లీ ఆమెను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ముంబైలో జరుగుతున్న భారీ యాక్షన్ షెడ్యూల్‌లో రష్మిక కూడా జాయిన్ అయినట్లు బాలీవుడ్ వర్గాల సమాచారం. 'పుష్ప' సిరీస్ బ్లాక్‌బస్టర్ హిట్ అవ్వడంతో అల్లు అర్జున్‌కి రష్మిక ఒక 'లక్కీ చార్మ్' అని, అందుకే ఆమెను ఈ ప్రాజెక్ట్‌లోకి తీసుకున్నారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. కాగా, ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ప్రధాన నాయికగా నటిస్తుండగా, రష్మికతో పాటు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుక్ ఖాన్ కూడా ఈ సినిమాలో ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో మెరవనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రేజీ తారాగణంతో అంచనాలను పెంచేస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై చిత్ర యూనిట్ నుండి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

# సొంత అపార్ట్‌మెంట్ ఖాళీ చేయనున్న సల్మాన్ ఖాన్.. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులే కారణం



బాలీవుడు సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ తనతోపాటు కుటుంబ సభ్యుల భద్రత విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన ఉంటున్న ముంబై, బాంద్రాలోని గెలాక్సీ లగ్జరీ అపార్ట్‌మెంట్‌ను ఖాళీ చేయాలని నిర్ణయించారు. తనకు మరింత భద్రత కల్పించే కొత్త బిల్డింగులోకి మారబోతున్నారు. దాదాపు 50 ఏళ్లుగా ఉంటున్న ఇంటిని విడిచిపెట్టబోతున్నారు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి తరచూ బెదిరింపులు, తన ఇంటివద్ద కాల్పుల నేపథ్యంలో సల్మాన్ ఖాన్ కొత్త ఇంటిలోకి మారాలని నిర్ణయించుకున్నారు. సముద్రం ఎదురుగా, ఆరంతస్తుల బిల్డింగ్ నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు కూడా లభించాయి. మహారాష్ట్ర కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఈ నెల 16న అనుమతులు మంజూరు చేసింది. దీంతో బాంద్రాలోని చింబాయ్ ప్రాంతంలో త్వరలోనే ఇంటి నిర్మాణం ప్రారంభం కానుంది. ఈ ఇంటి నిర్మాణం పూర్తైన తర్వాత ఆయన గెలాక్సీ అపార్ట్‌మెంట్ వదిలి ఇక్కడికి వస్తారు. సల్మాన్ తాను ప్రస్తుతం ఉంటున్న గెలాక్సీ అపార్ట్‌మెంట్ ఏరియాలో 1974 నుంచి ఉంటున్నారు. దీనికి సమీపంలోనే కొత్త అపార్ట్‌మెంట్ నిర్మించబోతున్నారు. ఇక్కడ సల్మాన్ తనతోపాటు కుటుంబ సభ్యులతో ఇక్కడే ఉండబోతున్నారు. కొత్త ఇల్లు 1,014 చదరపు మీటర్లలో ఉండనుంది. గ్రౌండ్ ఫ్లోర్, స్టిల్ట్ పార్కింగ్ కాకుండా మరో ఆరు ఫ్లోర్లతో దీన్ని నిర్మించనున్నారు.

# దసరా బరిలో వెంకీమామ.. 'ఆదర్శ కుటుంబం' విడుదల తేదీ ఖరారు!

విక్టరీ వెంకటేష్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఆదర్శ కుటుంబం' విడుదల తేదీ అధికారికంగా ఖరారైంది. వెంకటేష్ కెరీర్‌లో 77వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను గాంధీ జయంతి సందర్భంగా, అక్టోబర్ 2వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ మేరకు "ప్రతి కుటుంబం గుర్తుపెట్టుకోవాల్సిన తేదీ.. అక్టోబర్ 2న ఆదర్శ కుటుంబం తలుపులు తెరుచుకోబోతున్నాయి" అంటూ మేకర్స్ ఒక ప్రత్యేక ప్రకటనను విడుదల చేశారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో వెంకటేష్ సరసన కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు), వంశీ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తుండగా, ప్రఖ్యాత ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే పి.ఎస్. వినోద్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. వెంకటేష్, త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న మొదటి పూర్తి స్థాయి చిత్రం కావడంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,